ప్రజాశక్తి

మంగళవారం 5 ఆగస్టు 2025 8 పేజీలు

ప్రకాశం

బాపట్ల

ప్రజాసమస్యల పరిష్కారంలో

బాధ్యతతో వ్యవహరించాలి

- అధికారులకు కలెక్టర్ వెంకటమురళి ఆదేశం

మాట్లాడుతున్న కలెక్టర్ వెంకటమురళి

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

ప్రజల సమస్యల పరిష్కారంలో అధికారులు బాధ్యతతో వ్యవహరించాలని, అలసత్వం వహిస్తే చర్యలు తీసుకుంటామని కలెక్టర్ జె.వెంకటమురళి అధికారులను హెచ్చరించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్‌లోని పిజిఆర్ఎస్ హాలులో ప్రజాసమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని కలెక్టర్ నిర్వహించారు. ప్రజల నుంచి అర్జీలు నేరుగా స్వీకరించారు. ప్రజల నుంచి వచ్చే ప్రతి వినతిని తక్షణమే పరిష్కరించేలా బాధ్యతతో పనిచేయాలని ఆయన అధికారులకు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మొత్తం 205 వినతులు అందగా పలు సమస్యలకు తక్షణమే పరిష్కారం చూపారు. మిగిలిన వాటిని సంబంధిత శాఖలకు పంపించి త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. పి4 కార్యక్రమంలో బంగారు కుటుంబాలను మార్గదర్శకులకు మ్యాపింగ్, దత్తత విషయంలో జిల్లా కలెక్టర్ మండల ప్రత్యేక అధికారులకు, మండల స్థాయి అధికారులకు పలు సూచనలు చేశారు. కేంద్ర ప్రభుత్వం ఆగస్టు 15 స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా హర్ గర్ తిరంగా అనే కార్యక్రమాన్ని ప్రారంభించిందని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో ఈ కార్యక్రమాన్ని మూడు దశల్లో ఈనెల 15వ తేదీ వరకు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. పోటీలో గెలుపొందిన విద్యార్థులకు ఆగస్టు 15వ తేదీన ▶ 3లో

'వెలిగొండ' నీళ్లు..

వచ్చే సీజన్‌కు సాధ్యమేనా.?

- సిఎం చంద్రబాబు హామీపై రైతుల్లో తాజా చర్చ
- నిర్వాసితులకు ప్యాకేజీలు ఇచ్చి పునరావాసం కల్పిస్తేనే కదా.!
- మొదటి సొరంగంలో నాలుగు రంధ్రాలు పూడిక, మట్టి తరలింపు చర్యలూ నత్తనడకే..

ప్రజాశక్తి-ఒంగోలు బ్యూరో

వెలిగొండ ప్రాజెక్టుపై తాజాగా సిఎం చంద్రబాబు దర్శి నియోజకవర్గంలో చేసిన ప్రకటనపైనే రైతుల్లో చర్చ సాగుతోంది. అధికారంలోకి వచ్చాక ఏడాదిలో వెలిగొండ పూర్తిచేస్తామని మంత్రులు ప్రకటించారు. ఆ హామీ నెరవేర్చేందుకు అవసరమైన పనులు జరగలేదు. నిధులు విడుదల కాలేదు. రెండో ఏడాది వచ్చింది. ఇప్పుడు సిఎం చంద్రబాబు దర్శి సమీపంలోని వీరాయపాలెంలో అన్నదాత సుఖీభవ కార్యక్రమంలో పాల్గొని చేసిన ప్రసంగంలోనూ మళ్లీ అదే మాట చెప్పారు. వెలిగొండను తానే చేపట్టానని, తిరిగి తానే పూర్తి చేసి ప్రారంభిస్తానంటూ గంభీర స్వరంతో చెప్పారు. మొదటి ఫేస్‌ను పూర్తి చేసి.. వచ్చే సీజన్‌కు కృష్ణా జలాలు ప్రకాశం జిల్లా పశ్చిమప్రాంతానికి ఇస్తామని గట్టిగా హామీ ఇచ్చారు. ఇప్పుడు దీనిపై పశ్చిమాన చర్చ సాగుతోంది. ఇది ఎంత మేరకు సాధ్యమనేదీ రైతుల్లో నలుగుతోంది. తర్జనభర్జన కొనసాగుతోంది. పాలకపక్ష నేతల్లోనూ వెలిగొండ మరోసారి చర్చకు ఎజెండాగా మారింది. చంద్రబాబు ఇప్పటివరకూ వెలిగొండపై జిల్లాకు వచ్చినప్పుడల్లా చెబుతూనే ఉన్నారు. 2014-19 మధ్య కూడా ఆఖరు మూడేళ్ల ఇదే చెప్పారు. అనేక గడువులు చెప్పినా పనులు పూర్తిచేయనందున ఆచరణ సాధ్యం కాలేదు. ఇప్పుడూ అదే తీరు నడుస్తోంది. ఎన్నికలకు ముందు ▶ 2లో

భద్రతా లోపాలతోనే గ్రానైట్ క్వారీలో ప్రమాదం

▶ 6లో

భార్యాభర్తలను బలిగొన్న విషజ్వరం

మంచం పట్టిన ఈదుపల్లి

ప్రజాశక్తి-నగరం

మండలంలోని ఈదుపల్లిలో విషజ్వరాలు విజృంభిస్తున్నాయి. కొన్ని రోజులుగా జ్వరాలతో గ్రామస్తులు బాధపడుతున్నారు. రక్తంలో కణాల సంఖ్య తగ్గిపోవడం, నీరసం వంటి లక్షణాలతో ప్రజలు మంచం పడుతున్నారు. గ్రామానికి చెందిన ఓ ఇంట్లో భార్యాభర్తలు ఒక్క రోజు వ్యవధిలోనే విషజ్వరంతో మృతిచెందడం సమస్య తీవ్రతకు అద్దం పడుతోంది.

మృతిచెందిన సుబ్బారావు, మహాలక్ష్మి (ఫైల్)

ఈదుపల్లి గ్రామానికి చెందిన తుమ్మల సుబ్బారావు (40) విషజ్వరంతో ఆదివారం ప్రాణాలు కోల్పోయారు. ఈయన మృతి చెందిన 24 గంటల్లోనే అతని భార్య మహాలక్ష్మి గుంటూరు ప్రైవేట్ వైద్యశాల్లో చికిత్స పొందుతూ పరిస్థితి విషమించడంతో సోమవారం మృతి చెందింది. ఒక్క రోజు వ్యవధిలోనే భార్యాభర్తలు విషజ్వరంతో మృతిచెందడం గ్రామస్తులను భయాందోళనకు గురిచేస్తోంది. గ్రామస్థులు వైద్యం కోసం ఆర్ఎంపీలు, ప్రైవేట్ ల్యాబ్‌ల వద్దకు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది. గ్రామంలో మురుగునీటి కాలువలు లేకపోవడంతో మురుగునీరు రోడ్లపైకి వస్తోంది. దీనికి తోడు గత నెల రోజులుగా రాత్రి వేళల్లో విద్యుత్ సక్రమంగా లేదు. ఫలితంగా దోమలు విజృంభిస్తున్నాయి.

ప్రతి ఇంటికీ వెళ్లి వైద్య పరీక్షలు చేయాలి

మండలంలోని ఈదుపల్లిలో విషజ్వరాలతో భార్యాభర్తలు మృతి విషయం తెలిసిన వెంటనే గ్రామాన్ని డిఎం అండ్ హెచ్ఒ ఎస్.విజయమ్మ గ్రామాన్ని సందర్శించారు. గ్రామంలో వైద్య సిబ్బందిని పది టీములుగా ఏర్పాటు చేసి.. ప్రతి ఇంటికీ ఆరోగ్య పరిస్థితులు తెలుసుకుని ▶ 3లో

మద్యం కుంభకోణంలో

ఎవరూ తప్పించుకోలేరు..

- విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్
- వైభవంగా గిద్దలూరు, కంభం ఏఎంసీల చైర్మన్ల ప్రమాణస్వీకారం

మాట్లాడుతున్న విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్

ప్రజాశక్తి-గిద్దలూరు రూరల్

నాసిరకం మద్యాన్ని విక్రయించి.. ప్రజల ఆరోగ్యాలతో వైసిపి చెలగాటమాడిందని, మద్యం కుంభకోణంలో కట్టలు కట్టలుగా డబ్బులు దొరుకుతున్నాయని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ పేర్కొన్నారు. మద్యం కుంభకోణంలో సూత్రదారులు, పాత్రదారులు చట్టం నుండి తప్పించుకోలేరని పేర్కొన్నారు. గిద్దలూరు వ్యవసాయ మార్కెట్ యార్డ్ ఆవరణలో సోమవారం గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి అధ్యక్షతన గిద్దలూరు, కంభం వ్యవసాయ మార్కెట్ యార్డ్ కమిటీ చైర్మన్లు, డైరెక్టర్ల ప్రమాణ స్వీకార కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. కార్యక్రమంలో మంత్రి గొట్టిపాటి రవికుమార్, రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ ▶ 3లో

ప్రమాణస్వీకారం చేయిస్తున్న ఎమ్మెల్యే అశోక్‌రెడ్డి

'వెలిగొండ' నీళ్లు.. వచ్చే సీజన్‌కు సాధ్యమేనా.?

(మొదటిపేజీ తరువాయి)

అప్పటి సిఎం జగన్ దీని పనులు పూర్తి కాకుండానే సొరంగాల ప్రారంభం చేశారు. ఆయన చర్యలు విమర్శలకు తావిచ్చాయి. సొరంగాల వరకే ప్రారంభం అనుకుందామని భావించినా అవి కూడా ఇప్పటికీ పూర్తికాలేదు. ఇంకా పనులు జరుగుతూనే ఉన్నాయి. చారిత్రక రికార్డుల కోసమే ఆయన ఆనాడు ప్రారంభం చేశారనే విమర్శలు లేకపోలేదు. ఇక ప్రస్తుతం జరగాల్సిన పనులు చూస్తే చాలా వేగంగా జరిగితేనే వచ్చే సీజన్‌కు నీళ్లివ్వడం సాధ్యమవుతుంది. ఎందుకంటే ఇదే సీజన్‌కు శ్రీశైలం రిజర్వాయర్ నిండుతుంది. అంటే జూన్ నాటికి పనులు పూర్తి చేయాలి. వర్షాలకు ఎగువ నుంచి కృష్ణా నదికి నీరు వస్తుంది. శ్రీశైలం రిజర్వాయర్ నిండితే వెలిగొండ సొరంగాల ద్వారా నీరు జలాశయానికి చేరుతుంది. అప్పటికి జరగాల్సిన పనులు చూస్తే తక్షణం నిర్వాసితులను ఖాళీ చేయించాలి. అందుకు భారీగానే నిధులు కావాలి. కలెక్టర్ అన్సారియా గతంలో కలెక్టర్ల సమావేశంలో ఇచ్చిన నివేదికలో వెలిగొండ నిర్వాసితులకు రూ.889 కోట్లు కావాలని ప్రతిపాదించారు. 7321 మంది నిర్వాసితులకు తక్షణం ప్యాకేజీలు ఇవ్వాలి. 11 గ్రామాలను ఖాళీ చేయించాలి. ఇళ్లతో పాటు అన్నీ అక్కడే ఉన్నాయి. ప్రస్తుతం వాళ్లు తమ పొలాలనే సాగు చేసుకుంటున్నారు. ఇంకా నీళ్లు లేనందున మునగలేదు. అవే పొలాల్లో సాగుతో జీవనం సాగిస్తున్నారు. అన్ని రకాల పంటలు ముంపు పొలాల్లోనే పండుతున్నాయి. నీళ్లు ఇచ్చే సమయానికి బయటకు పోదామనే ఆలోచనలో ఉన్నారు. అయితే వారికి ఇంత వరకూ ప్యాకేజీలే ఇవ్వనందున ఇప్పట్లో ఖాళీ చేసే అవసరం రాదనే భావన కూడా నిర్వాసితుల్లో ఉంది. గత ప్రభుత్వం కూడా ప్యాకేజీలు లేకుండానే ప్రారంభం చేసింది. ఏడాదికి పైగా గడిచింది. మళ్లీ పొలాలు సాగు చేసుకున్నారు. ఇప్పుడూ ఖాళీ చేసే పనిపై ఆందోళన కూడా పెద్దగా లేదు. ప్రభుత్వం ప్యాకేజీలు ఇచ్చినప్పుడు కదా? బయటకు పోయేది అనే చర్చ ఉంది. అందుకు ప్రభుత్వం తక్షణం నిర్వాసితులకు ప్యాకేజీలు చెల్లించాలి. బయట కాలనీల్లో పునరావాసం కల్పించాలి. ఇళ్లు పూర్తి చేయాలి. ఎందుకంటే 7,321 మంది నిర్వాసితులు అక్కడ నుంచి బయటకు రావాలి. లేకుంటే మార్కాపురం పట్టణంలో వారికి అద్దెకు కనీసం ఇళ్లు కూడా దొరకవు. ఇవన్నీ ఐదారు నెలల్లో జరగాలి. ఇక పనులు విషయానికి వస్తే మొదటి సొరంగాన్ని నీటిని తరలించేలా సిద్ధం చేయాలి. మొదటి సొరంగానికి, రెండో సొరంగానికి మధ్యలో నాలుగు చోట్ల రంధ్రాలు పెట్టారు. వీటిని పూడ్చేయాలి. అందులో ఉన్న మట్టిని బయటకు తరలించాలి. రోజుకు 20 అడుగుల మేరకు మట్టినే బయటకు తీస్తున్నారని సమాచారం. దీన్ని అక్కడ 1.35 లక్షల క్యూబిక్ మీటర్ల మట్టి ఉన్నట్లు అంచనా. దీన్ని పూర్తిగా బయటకు తరలించాలి. లైనింగ్ పనులు 300 మీటర్లు మేరకు అసంపూర్తిగా పెట్టారు. దాన్ని కూడా పూర్తి చేయాలి. వీటితో పాటు ప్రధాన కాలువ దెబ్బతింది. సొరంగాలు-రిజర్వాయర్‌కు మధ్య ఉన్న ప్రధాన కాలువ పలుచోట్ల దెబ్బతింది. దానికి కాంక్రీటు వేసి బలోపేతం చేయాల్సి ఉంది. వర్షాలకే పలుచోట్ల గండ్లు పడ్డాయి. చిల్లచెట్లు మొలిచాయి. దాన్నీ బాగుచేయాలి. ఇవన్నీ చేయాలంటే తక్షణం వెలిగొండకు రూ.2 వేల కోట్ల నిధులు కావాలని అంచనా. ఆ స్థాయిలో రాష్ట్ర ప్రభుత్వం ఏడాదిలోపే నిధులు ఇవ్వాలి. మొన్న బడ్జెట్‌లో కేవలం రూ.396 కోట్లే కేటాయించారు. ఇటీవల మంత్రివర్గ సమావేశంలో రూ.106 కోట్లు పనుల కోసం అంటూ కేటాయించారు. ఇలా అరకొర నిధులు కేటాయిస్తూ పనులు వేగంగా చేయకుండా వచ్చే సీజన్‌కు నీళ్లు అంటే సందిగ్ధమేనంటున్నారు. ఇక జిల్లా నేతలకూ వెలిగొండ సవాలుగానే మారింది. పశ్చిమానికి వెళ్లిన ప్రతిసారీ దీనిపైనే ఏదో ఒక హామీ ఇచ్చి రావాల్సి వస్తోంది. వెలిగొండ కలల సాకారం వచ్చే సీజన్ నాటికి సిఎం చంద్రబాబు చెప్పినట్లుగా నిజం అవుతుందనే ఆశిద్దాం..

IN THE HONOURABLE COURT OF THE 1st. ADDL.SENIOR CIVIL JUDGE AT VISAKHAPATNAM
E.A.263/2024 in E.P. 174/2005 in O.S. 79/1975

Between:
Smt. Vuppala Lakshmi Devi (Died) & another . . . Petitioner/Dhr
And:
J.S.M.Prasad (Died) & others . . . Respondents/Jdrs

E.A. NOTICE IN ORDER 22 R.9 OF C.P.C

R-10: Ravinuthula Adiseshamma, W/o. Late Ramamurthy, R/at. Chirala, Prakasam Dist.
R-11: Puttamaraju Vijaya Lakshmi, W/o. Venkata Rao, Land Lady, R/at. Chirala, Prakasam Dist.
R-13: Ravinutula Nirmala Jyothi, W/o. Ramamurthy, R/at. Chirala, Prakasam Dist.

Whereas the above decree holder has instituted the above E.A.263/24 under O.22 R.106 of C.P.C. to setaside the order of abatement came into existence by 28-8-11 for non filling of application under O.22 R.3 C.P.C. to add him as the 2nd DHr in the E.P.174/05. The said E.A.263/24 stands posted to **20-8-2025** in the above Court.

You are hereby summoned to appear in the above Court in person or by a pleader on **20-08-2025 at 10.30 A.M.** to answer the same failing which the E.A.263/24 will be decided in your absence and disposed exparte.

DATE OF HEARING: 20-08-2025

Y.SUJATHA
P.MURALI GOPAL
Advocates, D.No. 49-19-20, Lalitha Nagar, Visakhapatnam.

IN THE HONOURABLE COURT OF THE 1st. ADDL.SENIOR CIVIL JUDGE AT VISAKHAPATNAM
E.A.243/2024 in E.P. 174/2005 in O.S. 79/1975

Between:
Smt. Vuppala Lakshmi Devi (Died) & another ...Petitioner/Dhr
And:
Jagarlamudi Surender Maleswara Prasad (Died) & others . . . Respondents/Jdrs

E.A. NOTICE (SEC.5 OF LIMITATION ACT)

R-10: Ravinuthula Adiseshamma, W/o. Late Ramamurthy, Chirala, Prakasam Dist.
R-11: Puttamaraju Vijaya Lakshmi, W/o. Venkata Rao, Land Lady, Chirala, Prakasam Dist.
R-13: Ravinutula Nirmala Jyothi, W/o. Ramamurthy, Chirala, Prakasam Dist.

Whereas the above decree holder has instituted the above E.A.243/24 under Sec.5 of Limitation Act to condene delary of 1739 day to setaside the above E.P.174/05. The said E.A.243/24 stands posted to **20-8-2025** in the above Court.

You are hereby summoned to appear in the above Court in person or by a pleader on **20-08-2025 at 10.30 A.M.** to answer the same failing which the E.A.243/24 will be decided in your absence and disposed exparte.

DATE OF HEARING: 20-08-2025

Y.SUJATHA
P.MURALI GOPAL
Advocates, D.No. 49-19-20, Lalitha Nagar, Visakhapatnam.

IN THE HONOURABLE COURT OF THE 1st. ADDL.SENIOR CIVIL JUDGE AT VISAKHAPATNAM
E.A.262/2024 in E.P. 174/2005 in O.S. 79/1975

Between:
Smt. Vuppala Lakshmi Devi (Died) & another . . . Petitioner/Dhr
And:
J.S.M.Prasad (Died) & others . . . Respondents/Jdrs

E.A. NOTICE IN ORDER 21 R.106 OF C.P.C

R-10: Ravinuthula Adiseshamma, W/o. Late Ramamurthy, R/at. Chirala, Prakasam Dist.
R-11: Puttamaraju Vijaya Lakshmi, W/o. Venkata Rao, Land Lady, R/at. Chirala, Prakasam Dist.
R-13: Ravinutula Nirmala Jyothi, W/o. Ramamurthy, R/at. Chirala, Prakasam Dist.

Whereas the above decree holder has instituted the above E.A.262/24 under O.21 R.106 of C.P.C. to setaside the dismissal/default ordr dated 8-2-19 in the above E.P.174/05. The said E.A.262/24 stands posted to **20-8-2025** in the above Court.

You are hereby summoned to appear in the above Court in person or by a pleader on **20-08-2025 at 10.30 A.M.** to answer the same failing which the E.A.262/24 will be decided in your absence and disposed exparte.

DATE OF HEARING: 20-08-2025

Y.SUJATHA
P.MURALI GOPAL
Advocates, D.No. 49-19-20, Lalitha Nagar, Visakhapatnam.

తల్లిపాల వారోత్సవాలు

కొండపి : బిడ్డకు తల్లిపాలు తాగించడం వల్ల వ్యాధి నిరోధకశక్తి పెంపొందుతుందని వెన్నూరు గ్రామ సర్పచి గొర్రెపాటి సంధ్యారాణి తెలిపారు. వెన్నూరు అంగన్‌వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలు సిపిడిపిఒ బి.సుశీలదేవి అధ్యక్షతన నిర్వహించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీలు పాల్గొన్నారు.

మహారాజశ్రీ జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టు పర్చూరు
I A.No : 611/2024 in OS.No :133/2024

Between :-
కొణిదెన రవీంద్రబాబు ..... పిటీషనర్
V/s
మంగ నెల్లూరి శ్రీమతి మరియు 2 ఇతరులు ..... రెస్పాండెంట్స్

R2) మంగ నెల్లూరి సునీల్ కుమార్
S/o లేటు సుబ్రమణ్యం
R3) మంగనెల్లూరి అనీల్ కుమార్,
S/o లేటు సుబ్రమణ్యం
R/o. డోర్ నెం :2-88 టూ పోర్షన్స్ స్టేర్డ్ బిల్డింగ్, స్వర్ణ గ్రామము, కారంచేడు మండలం, బాపట్ల జిల్లా

పై నెంబరు గల పిటీషన్‌ను మీపై దాఖలు చేసి మీకు ఎన్నిమార్లు IA నోటీసులు పంపిననూ చేరనందున ఈ ప్రకటన ద్వారా మీకు తెలియ జేయునది ఏమనగా ది.06-08-2025 న ఉదయం 10.30ని.లకువాయిదా ఉన్నందున మీరు స్వయంగా గాని వకీలు గారి ద్వారా గాని పైకోర్టు వారి ఎదుట హాజరై మీఆక్షేపణలు తెలుపుకొనవలసినది లేని యెడల మీపరోక్షమునందు పిటీషన్ విచారించి తీర్మానించబడును.

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //
వాయిదా తేది : 06-08-2025

ఇట్లు
వెంగలశెట్టి తిరుమలరావు
కారుమూడి ధనలక్ష్మి
న్యాయవాదులు, పర్చూరు

మహారాజశ్రీ జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టు పర్చూరు
OS No : 133/2024

Between :-
కొణిదెన రవీంద్రబాబు .....వాది
V/s
మంగ నెల్లూరి శ్రీమతి మరియు 2 ఇతరులు .... ప్రతివాదులు

To
D2) మంగ నెల్లూరి సునీల్ కుమార్
S/o లేటు సుబ్రమణ్యం
D3) మంగ నెల్లూరి అనీల్ కుమార్
S/o లేటు సుబ్రమణ్యం
R/o డోర్ నెంబర్ 2-88, టూ పోర్షన్స్ స్టేర్డ్ బిల్డింగ్, స్వర్ణ గ్రామము, కారంచేడు మండలము, బాపట్ల జిల్లా.

పై నెంబరు గల దావాను మీపై దాఖలు చేసి మీకు ఎన్నిమార్లు దావాసమన్లు పంపిననూ చేరనందున ఈప్రకటన ద్వార మీకు తెలియ జేయునది ఏమనగా ది.06-08-2025న ఉదయం 10:30ని.లకు వాయిదాఉన్నందున మీరు స్వయంగా గాని వకీలు గారి ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరై మీఆక్షేపణలు తెలుపుకొనవలసినది. లేని యెడల మీపరోక్షమునందు దావా విచారించి తీర్మానించబడును.

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //
వాయిదా తేది : 06-08-2025

ఇట్లు
వెంగలశెట్టి తిరుమలరావు
కారుమూడి ధనలక్ష్మి
న్యాయవాదులు, పర్చూరు

In the Court of the Principle Senior Civil Judge (Senior division) Bapatla.
I.P.No.8/2025.

Between:
Chennupati Hari babu ....Petitioner.
V/s
1)Nallacherla Vinil Kumar,S/o not known, Natco Pharma Division, Kothur village, Ranga Reddy district, Telangana state.
2)Tammali Mahesh S/o not known, Employee Natco Parma Division, Kothur village and Mandal R.R. Dist. TS.
3)Rangu Suresh@Raju S/o not known, Employee in Natco Pharma Division village and Mandal, R.R. Dist, TS.
4)Konduru Sarath Reddy S/o not known, Employee Natco Pharma division,Kothur village and Mandal, R. R. Dist, TS.
5) Cherupalli Ashok S/o not now Employee Natco Pharma Division, kothur village and Mandal, R. R. Dist, TS.
6)Jakarapu Naveen Kumar S/o not known, Rangapur Village, Kothur Mandal R.R. Dist, TS. 7. Lambu Veera Venkat subbaiah S/o not known, R/o Kakatiya road no-2 Qutubullapur,pin:500054. TS.
8) Govu Mahesh S/o not known ,Natco Pharma Division,Kothur Mandal, R.R. Dist, TS. 9) State Bank of India Regional office, Nampally Hyderabad Dist, TS.
10) HDFC Bank Regional Office, Sanath Nagar, Hyderabad post ,TS.
11) ICIC Bank Regional Office, Nampally Hyderabad post, TS.
12) Axis Bank Regional Office Abids, Hyderabad, TS.
13) IDFC Bank Regional Office Kukatpally, Hyderabad ,TS.
14) RBL(S) Bank Regional Office LakdikaPool, Hyderabad ,TS.
15) Bajaj Finance Company, Akrud, 4th Floor Bajaj company Finance office, Pune, 411035.
16) YES Bank, Regional Office, Madapur, Hyderabad,TS.....Respondents

పై నెంబర్ పిటిషన్‌లో పిటిషనర్ రెస్పాండెంట్స్ తాలూకు బాకీలనుఆర్థిక ఇబ్బందులవలన చెల్లించలేక పోయి నందున అతను I.P. పిటిషన్ దాఖలు చేసి ఉన్నాడు. సదరు పిటిషనరు యొక్క స్థితిగతులను గురించి రెస్పాండెంట్స్ గానీ ఇతరులు గాని తెలిసిన యెడల ది:28-8-2025న ఉదయం 10:30 గంటలకు స్వయంగా గాని లేక మీవకీలు ద్వారా గాని మీ ఆక్షేపణలు ఏమైనా ఉన్నయెడల పై కోర్టుకు హాజరై తెలియజేయగలరు. లేనియెడల మీపరోక్షంగా శ్రీ కోర్టు వారు తీర్మానించెదరని ఇందు మూలముగా తెలియజేయడమైనది.

// కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం //
వాయిదా తేదీ 28-8- 2025.

ఇట్లు
అలపర్తి నాగేశ్వరరావు,
అడ్వకేట్, బాపట్ల.
సెల్:94404 20044.

IN THE COURT OF THE AGENT TO THE GOVERNMENT BHADRADRI-KOTHAGUDEM DISTRICT AT : KOTHAGUDEM
O.S.No. 104 OF 2025

Between:
Jampula Venkateswarlu (ST) .....Plaintiff
Vs.
Kadiyam Ramadevi (NT) .....Defendant

To,
Smt.Kadiyam Ramadevi
W/o Venkateswarlu, Age:38 yrs,
Occ: Government Employee
R/o H.No.2-88, Ambedkar statue, Peridepi Village, Kondepi Mandal, Praksham District, A.P.

Whereas the plaintiff has field the above suit for recovery of money on the file of Agent to Government District Collector at Kothagudem and the suit is posted on 29-08-2025 for appearance of any objections.

Hence you are hereby informed to appear before this court on 29-08-2025 at 3:30 P.M either by yourself or through your counsel Failing which the matter will be decided ex-parte

// By order of the court //

MANTRIPRAGADA RAVITHEJA
ADVOCATE
KOTHAGUDEM BHADRADRI
KOTHAGUDEM DISTRICT

పదవ తరగతి, ఇంటర్మీడియట్ ఒరిజినల్ మార్కు లిస్టులు పోయినవి.

ప్రకాశం జిల్లా, వెలిగండ్ల మండలం, మొగళ్ళూరు గ్రామానికి చెందిన నేరేళ్ల వెంకట నాగజ్యోతి తండ్రి నేరేళ్ల శ్రీనివాసులుకు చెందిన 10వతరగతి మార్క్ లిస్ట్ రిజిస్టర్ నెంబర్1316132216, ఇంటర్మీడియట్ మార్క్ లిస్ట్ రిజిస్టర్ నెంబర్ 1507224469. కనిగిరి నుండి మొగళ్ళూరుకు 24-07-2025 బస్సులో బయలుదేరి వస్తుండగా కింద జారి పడిపోయినవి. ఎవరికైనా దొరికినచో ఈక్రింది అడ్రస్‌కు తెలియజేయగలరు.

మా చిరునామా:
నేరేళ్ల వెంకట నాగజ్యోతి,
తండ్రి: శ్రీనివాసులు,
మొగళ్ళూరు (పోస్ట్),వెలిగండ్ల మండలం,
ప్రకాశం జిల్లా, పిన్ నెం.523223
సెల్:9182995253

స్థిరాస్థి వేలం ప్రకటన
మహారాజశ్రీ 1వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో: ఒంగోలు
E.P.No.8/2023
I.A.No.885/2021
O.S.No.26/2016

రామినేని సుస్మిత .....Decree Holder
వర్సెస్
కోడూరి విశ్వసేన్ .. Judgement Debtor

ఈ క్రింది షెడ్యూలు దాఖలా స్థిరాస్థిని తేది: 21-08.-025 ఉదయము గం.10.30 ని.ల నుండి సాయంత్రం గం.5.00 ని.ల లోపు ఒంగోలు 1వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టు వద్ద కోర్టువారి ఉత్తర్వుల మేరకు పై తెలిపిన ఇ.పి.లో బాకీ వసూలు నిమిత్తం వేలం వేయబడును. షెడ్యూలు ఆస్థిని కొనుగోలు చేయు ఆసక్తిగలవారు వేలంపాటలో పాల్గొని షెడ్యూలు ఆస్థిని వేలం పాడుకొనవచ్చును.

షెడ్యూలు

ప్రకాశం జిల్లా - ఒంగోలు సబ్ రిజిస్ట్రేషన్ - ఒంగోలు మున్సిపల్ కార్పోరేషన్ -ఆంజనేయ స్వామి గుడి దగ్గర 6వ వార్డు, 15వ బ్లాకు, టి.నెం.649, డోర్‌నెం.58-2-13,58-2-14,ఎన్.సి.నెం. 20807, 22306- విస్తీర్ణము1688 చదరపు అడుగులు లేక 187.5/9 చదరపు గజాలు స్థలము లో 1270 చదరపు అడుగుల ఆర్.సి.సి బిల్డింగ్

హద్దులు :
తూర్పు : రేల్వే క్వార్టర్స్ స్థలము
దక్షిణం : గోగినేని శేషమ్మ, వెంకయ్య మరియు ఇతరుల ఇళ్ళు
పడమర : మున్సిపల్ రోడ్
ఉత్తరం : షెడ్యూలు ఇంటికి మరియు కొండూరి అక్సర అమరబాబు గారి ఇంటికి మధ్య వరసందు.

మార్కెట్ విలువ : 59,04,100/-
DHR **విలువ: 70,00,000/-**
అమీనా విలువ : రూ. 65,00,000/-
వేలం తేది 21.08.2025
Further Hearing: 29-08-2025

// కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం //

ఇట్లు
పంగులూరి గోవిందయ్య,
Decree Holder తరపున న్యాయవాది,
ఒంగోలు

గ్రామపంచాయతీ కార్యాలయము, సింగరాయకొండ టెండర్ ప్రకటన

ఆర్.ఓ.సి నెం. 19/2025, **టెండర్ నోటీసు** **తేది: 01-08-2025**

ప్రకాశం జిల్లా సింగరాయకొండ మండలం, సింగరాయకొండ కొండ గ్రామపంచాయతీ నందు 2025-26 సంవత్సరమునకు ఈ దిగువ తెలిపిన సామానులు సప్లై చేయుటకు సీలు వేచిన టెండర్లు తేది:11-08-2025 ఉదయం 10.00గం.ల నుండి 12.00 గం.ల వరకు పంచాయతీ కార్యదర్శి గారిచే గానీ లేక వారి అనుమతి పొందిన వారిచే గానీ టెండర్లు స్వీకరించబడును. సీలు టెండర్లను అదే రోజు మధ్యహ్నము 3.00 గంటలకు హాజరైన టెండర్ దారుల సమక్షమున టెండర్లను తెరువబడును. ఆసక్తి కలవారు ఈ క్రింది వివరముల ప్రకారము టెండర్ ధరావత్తు చెల్లించి రశీదును టెండర్ షెడ్యుల్‌కి జతపరచవలెను. ధరావత్తును చెల్లించని మరియు సకాలములో రాని టెండర్లు స్వీకరించబడవు. ఏకారణము చూపకుండానే టెండర్లు వాయిదా వేయుటకు లేదా రద్దు పరుచుటకు పంచాయతీ కార్యదర్శి గారికి అధికారము కలదు. ఇతర వివరములు కార్యాలయ పని వేళలయందు తెలుసుకొనవచ్చును.

వ.నెం.	వివరము	ధరావత్తు
1	2025-26 సంవత్సరమునకు అవసరమైన P.H సామానులు సప్లై చేయుట.	2,000/-
2	2025-26 సంవత్సరమునకు అవసరమైన P.W.S.సామానులు సప్లై చేయుట.	2,000/-
3	2025-26 సంవత్సరమునకు అవసరమైనP.H సిబ్బందికి అవసరమైన దుస్తులు మరియు వగైరాలు సప్లై చేయుట.	2,000/-
4	2025-26 సంవత్సరమునకు అవసరమైన స్టేషనరి సామానులు సప్లై చేయుట.	1,000/-
5	2025-26 సంవత్సరమునకు అవసరమైన కరెంట్ సామానులు సప్లై చేయుట.	2,000/-

గమనిక :
1. టెండరుదారులు జి.యస్.టి, పాన్ కార్డు, బ్యాంక్ అకౌంటు నంబరు కలిగిన వారు మాత్రమే టెండరు లోపాల్గొనవలెను.
2. టెండరు దారులు ప్రతి వస్తువుకు బహిరంగ మార్కెట్ ధరలకు అనుగుణంగా మాత్రమే టెండరు వేయవలెను.
3. గ్రామపంచాయతీ సిబ్బంది జీతములు మరియు కరెంట్ బిల్లులుచెల్లించిన తదుపరి మాత్రమే బిల్లులుచెల్లించబడును.
4. గ్రామపంచాయతీ నిధుల సౌలభ్యమును బట్టి మాత్రమే బిల్లులు చెల్లించబడును. వడ్డీలు చెల్లించబడవు.

సర్రా జగదీష్ బాబు
పంచాయతీ కార్యదర్శి
గ్రామపంచాయతీ, సింగరాయకొండ

ప్రమాణం చేస్తున్న నూతన కమిటీ

ఆలయ కమిటీ ప్రమాణ స్వీకారం

ప్రజాశక్తి-నాగులుప్పలపాడు

నాగులుప్పలపాడు మండలం అమ్మనబ్రోలు గ్రామంలోని శ్రీ చెన్నమల్లేశ్వర దేవస్థానం ట్రస్టు బోర్డు చైర్మన్ గా గండు సుబ్బాయమ్మ ,సభ్యులుగా చిరుపోతు సురేష్ బాబు,ధూపాటి వీరనారాయణ,పాదర్తి సుబ్బయ్య, లలితాదేవి, అజ్జం సరోజని,మేకల శారద,మాచవరపు సురేష్ , పబ్బిశెట్టి పవన్ ప్రమాణం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఇన్‌స్పెక్టర్ వేణుగోపాల్, దేవస్థానం ఇఒ దామా నాగేశ్వరరావు విశ్రాంతి ఇఒ కొల్లిపర నాగేశ్వరావు ,తేళ్ళ మనోజ్, ముప్పవరపు సిద్దార్థ, ఈదర వెంకట కష్ణారావు, ఇంటూరి శ్రీనివాసరావు, వల్లేటి రంగా ,అమర్ బాబు, గుడిపూడి రాజారావు, మారెళ్ళ జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందజేస్తున్న ఎంపిడిఒ జ్యోతి

రూ.10వేల ఆర్థికసాయం అందజేత

ప్రజాశక్తి -మద్దిపాడు : ఓపేద కుటుంబానికి ఎంపిడిఒ జ్యోతి ఆర్థిక చేయూత ؚనందించారు. మండల పరిధిలోని కొలసనకోట గ్రామంలో దత్తత తీసుకున్న డొక్కా కాంతమ్మ కుటుంబానికి రూ.10 వేల ఆర్థిక సాయం సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ మాట్లాడుతూ పి4 కార్యక్రమంలో భాగంగా తాను ఓ కుటుంబాన్ని దత్తత తీసుకున్నట్లు తెలిపారు. ఆ కుటుంబానికి భవిష్యత్తులో ఏ అవసరమైన తన వంతు సహాయ సహకారాలు అందజేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచి డొక్కా మరియమ్మ సిద్ధయ్య, వైస్ సర్పంచి దేవభక్తుని ప్రసాద్ రావు, మండవ గోపీచంద్, కార్యదర్శి మీరా పాల్గొన్నారు.

పెద్దదోర్నాలలో గ్రామ సభ

ప్రజాశక్తి-పెద్దదోర్నాల : స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపిడిఒ నాసర్‌రెడ్డి అధ్యక్షతన సోమవారం గ్రామ సభలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం, ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించాలన్నారు. ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు.. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి నలగాటి శివ కోటేశ్వరరావు, వివిధ శాఖల అధికారుల పాల్గొన్నారు.

గ్రామంలో పర్యటిస్తున్న డిఎం అండ్ హెచ్ఒ విజయమ్మ

భార్యాభర్తలను బలిగొన్న విషజ్వరం

(మొదటిపేజీ తరువాయి)

వారికి అవసరమైన మందులు, రక్త పరీక్షలు చేయాలని ఆదేశించారు. గ్రామంలో సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారమయ్యే విధంగా కృషి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో మలేరియా ఆఫీసర్ డాక్టర్ చొక్క రత్న మన్మోహన్, పంచాయతీ సెక్రటరీ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

'మీకోసం' అర్జీలను పరిష్కరించాలి : ఎస్‌పి

ప్రజాశక్తి- ఒంగోలు సబర్బన్

మీకోసం కార్యక్రమం ద్వారా వచ్చే అర్జీలను స్వతరమే పరిష్కరించాలని ఎస్‌పి ఎఆర్.దామోదర్ పోలీసు అధికారులకు సూచించారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో మీకోసం కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్‌పి ప్రజలను నుంచి ఫిర్యాదులు సేకరించారు. నేరుగా ఫిర్యాదు దారులతో ముఖాముఖీగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అర్జీలను పరిశీలించి చట్టపరంగా త్వరితగతిన పరిష్కరిస్తామని ఎస్‌పి ఫిర్యాదుల దారులకు భరోసా కల్పించారు. అనంతరం అందిన ఫిర్యాదులపై పోలీస్ అధికారులతో ఎస్‌పి మాట్లాడి అర్జీలను తక్షణమే విచారణ జరిపి బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కుటుంబ కలహాలు, భర్త/అత్తారింటి వేధింపులు, చీటింగ్/జాబ్ ఫ్రాడ్, భూ

అర్జీదారులతో మాట్లాడుతున్న ఎస్‌పి దామోదర్

వివాదాలు మరియు ఇతర సమస్యలపై మొత్తం 67 ప్రజా ఫిర్యాదులు వచ్చాయి. ఈ కార్యక్రమంలో ఎస్‌సి,ఎస్‌టి సెల్ ఇన్‌స్పెక్టర్ దుర్గా ప్రసాద్, డిటిసి ఇన్‌స్పెక్టర్ షమీముల్లా, ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ పాండు రంగారావు, ప్రజా సమస్యల పరిష్కార వేదిక ఎస్ఐ జనార్ధన్‌రావు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

సమాచార హక్కు చట్టంపై అవగాహన

ప్రజాశక్తి-చీమకుర్తి

ప్రతి ఒక్కరూ సమాచార హక్కు చట్టంపై అవగాహన కలిగి ఉండాలని, అవగాహన కలిగించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఎంపిడిఒ రాఘవేంద్ర తెలిపారు సోమవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో సమాచార హక్కు చట్టంపై సోమవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు సమాచార హక్కు చట్టం గురించి అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. ఎంపిపి యద్దనపూడి శ్రీనివాసరావు , జడ్‌పిటిసి వేమా శ్రీనివాసరావు మాట్లాడుతూ సమాచార చట్టం పట్ల అవగాహన ఎంతో అవసరన్నారు. ఈ కార్యక్రమంలో

మాట్లాడుతున్న ఎంపిడిఒ రాఘవేంద్ర

డిప్యూటీ ఎంపిడిఒ అజిత, ఎంఇఒలు డివిఎల్. నరసింహారావు, కె. శివాజీ,సూపరింటెండెంట్ శ్రీనివాసరావు, ఎఒ భాస్కర్,అధికారులు పాల్గొన్నారు.

ఐసిడిఎస్ కార్యాలయం ఎదుట అంగన్‌వాడీల నిరసన

ప్రజాశక్తి-కొండపి

పనికి తగిన వేతనం ఇవ్వాలని అంగన్‌వాడీలు డిమాండ్ చేశారు. స్థానిక సిడిపిఒ కార్యాలయం వద్ద కొండపి ప్రాజెక్టు పరిధిలోని అంగన్‌వాడీలు సోమవారం నిరసన తెలియచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యాప్‌లో వివిధ రకాల సమాచారాన్ని అప్‌లోడ్ చేసేందుకు 3జి సిమ్‌లతో అవస్థలు పడుతున్నట్లు తెలిపారు. గత 4 సంవత్సరాలుగా ఈ విషయం గురించి చెబుతున్నా అదికారులు, ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. పనిచేయని పోన్‌న్లు రిటన్ చేసేందుకు వెళ్లగా సిడిపిఒ లేకపోవడంతో కార్యాలయంలో పెట్టివచ్చారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ

నిరసన తెలుపుతున్న అంగన్‌వాడీలు

కార్మిక సంఘం నాయకుడు కెజి.మస్తాన్, అంగన్‌వాడీలు తదితరులు పాల్గొన్నారు.

వృత్తి నైపుణ్యాలు మెరుగుపర్చుకోవాలి

ప్రజాశక్తి-టంగుటూరు

నేటి పోటీ ప్రపంచంలో పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా విద్యార్థులు తమ వత్తి విద్యా నైపుణ్యాలను మెరుగుపరచుకొని ఉన్నత ఉద్యోగాలు సాధించేందుకు అవసరమైన అన్ని సదుపాయాలు పేస్ ఇంజినీరింగ్ కళాశాలలో ఉన్నాయని ఎఫెక్ట్రానిక్స్ సిస్టం ప్రైవేట్ లిమిటెడ్ సిఇఒ దాసరి రామకష్ణ తెలిపారు. విద్యార్థులు ఆ సౌకర్యాలను ఉపయోగించుకొని భవిష్యత్తులో ఉన్నతమైన ఉద్యోగాలు సాధించాలని ఆయన ఆకాంక్షించారు. పేస్ ఇంజినీరింగ్ కళాశాలలో నుంచి ఇంజినీరింగ్ ప్రథమ సంవత్సర తరగతులు సోమవారం ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా దాసరి రామకష్ణ నూతన విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు. కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ మద్దిశెట్టి శ్రీధర్ మాట్లాడుతూ తమ కళాశాల మీద నమ్మకంతో ఆప్షన్లు పెట్టుకొని 100 శాతం అడ్మిషన్లు భర్తీకి సహకరించిన విద్యార్థులకు తల్లిదండ్రులకు, శ్రేయోభిలాషులకు కృతజ్ఞతలు

జ్యోతి ప్రజ్వలన చేసి తరగతులను ప్రారంభిస్తున్న మద్దిశెట్టి శ్రీధర్

తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జివికె.మూర్తి, ట్రైనింగ్ అండ్ ప్లేస్‌మెంట్ డీన్ రూప అక్కేష్ , అకాడమిక్స్ డీన్ సుబ్బారావు, డైరెక్టర్ ఆఫ్ అడ్మిషన్స్, డీన్ ఆఫ్ స్టూడెంట్ అఫైర్స్ డాక్టర్ ఆర్ వీరాంజనేయులు, అడ్మినిస్ట్రేటర్ ఆఫీసర్ ఎం.రమణ బాబు, ప్రథమ సంవత్సరం డీన్ సుబ్బారావు, ఎంబిఎ విభాగాధిపతి డాక్టర్ మేరీ జోన్స్, పాలిటెక్నిక్ ప్రిన్సిపల్ డాక్టర్ కోటిరెడ్డి, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

వినతులు స్వీకరిస్తున్న మంత్రి స్వామి

వినతులు స్వీకరణ

ప్రజాశక్తి- టంగుటూరు

టంగుటూరు మండలం తూర్పునాయుడుపాలెం లోని తన క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి సోమవారం ప్రజల నుంచి వినతి పత్రాలు స్వీకరించారు. సంబంధిత అధికారులతో మాట్లాడి కొన్ని సమస్యలను అక్కడిక్కడే పరిష్కరించారు. ప్రజల సమస్యల పరిష్కారానికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తున్నట్లు తెలిపారు. ప్రజల సమస్యల పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తామని మంత్రి తెలిపారు.

ప్రజాసమస్యల పరిష్కారంలో బాధ్యతతో వ్యవహరించాలి

(మొదటిపేజీ తరువాయి)

ప్రశంసా పత్రాలు అందజేయడం జరుగుతుందని తెలిపారు. ఆక్వా ప్రాసెసింగ్ సెంటర్లు, గ్రానైట్ మైనింగ్, గ్రానైట్ కటింగ్, పాలిషింగ్, ఎం ఎస్ ఎం ఈ మొదలగు పారిశ్రామిక కేంద్రాలలో, వాణిజ్య కేంద్రాల్లో పనిచేస్తూ చట్ట పరిధిలోకి వచ్చే ప్రతి కార్మికునికి రిజిస్ట్రేషన్ చేయించాలని జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి జిల్లా కార్మిక శాఖ అధికారికి పలు సూచనలు చేశారు. పిల్లలను దత్తత తీసుకోదలచిన తల్లిదండ్రులు చట్టపరంగా మాత్రమే దత్తత తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. చట్టపరంగా కాకుండా ఇతర మార్గాల ద్వారా పిల్లలను దత్తత తీసుకుంటే వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. జిల్లా అధికారులు సెలవుపై గానీ, కోర్టు పనులపై గానీ, శిక్షణా తరగతుల పైన గానీ ఇతర ఏ సందర్భంలోనైనా ప్రధాన కార్యస్థానం వదిలి వెళ్లేటప్పుడు జిల్లా కలెక్టర్ అనుమతి పొంది వెళ్లాలని, అనుమతి పొందని అధికారులపై చర్యలు తీసుకుంటామని అధికారులను హెచ్చరించారు. కార్యక్రమంలో ఇన్‌ఛార్జి సంయుక్త కలెక్టర్ గంగాధర్ గౌడ్, డిఆర్డిఎ పీడీ శ్రీనివాసరావు, బాపట్ల రెవెన్యూ డివిజన్ అధికారి పి గ్లోరియా, అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

మద్యం కుంభకోణంలో ఎవరూ తప్పించుకోలేరు..

(మొదటిపేజీ తరువాయి)

మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి ఎమ్మెల్యేలు కందుల నారాయణరెడ్డి, ఉగ్ర నరసింహారెడ్డి, ఎంఎం కొండయ్య, యర్రగొండపాలెం టీడీపీ ఇన్‌ఛార్జి ఎరిక్షన్‌బాబు, దర్శి టీడీపీ నాయకులు కడియాల లలిత్ సాగర్, రాష్ట్ర మారిటైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్య, రాష్ట్ర టూరిజం డెవలప్‌మెంట్ చైర్మన్ నూకసాని బాలాజీ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. మొదటగా ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. గిద్దలూరు మార్కెట్ యార్డ్ చైర్మన్‌గా బైలడుగు బాలయ్య యాదవ్, కంభం మార్కెట్ యార్డ్ చైర్మన్‌గా పూనూరు భూపాల్‌రెడ్డి, వైస్ చైర్మన్లు, డైరెక్టర్లతో ఎమ్మెల్యే అశోక్‌రెడ్డి ప్రమాణ స్వీకారం చేయించారు.

అనంతరం మంత్రులు, ఎమ్మెల్యేలు సభనుద్దేశించి మాట్లాడుతూ రాష్ట్ర అభివద్ధిని ఓర్చుకోలేక వైసిపి నాయకులు 'బాబు ష్యూరిటీ..' అంటూ కార్యక్రమాలు చేసుకుంటూ తిరుగుతున్నారని చెప్పారు. ఎమ్మెల్యే నారాయణరెడ్డి మాట్లాడుతూ కులం కూడు పెట్టదని, మార్కాపురం జిల్లా సాధిస్తామని చెప్పారు. కార్యక్రమంలో జనసేన, బీజేపీ ఇన్‌ఛార్జులు, జడ్పీటీసీ సభ్యులు, గిద్దలూరు నగర పాలక సంస్థ చైర్మన్, మండల పార్టీ అధ్యక్షులు, సొసైటీ చైర్మన్లు, సర్పంచులు, కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

మంత్రికి వినతిపత్రం అందిస్తున్న నరేంద్రవర్మ

రోడ్ల నిర్మాణానికి నిధులివ్వండి

ప్రజాశక్తి - బాపట్ల

నియోజకవర్గంలోని గ్రామీణ ప్రాంతాల్లో అంతర్గత రహదారుల నిర్మాణం, మరమ్మతలకు నిధులు మంజూరు చేయాలని రహదారులు, భవనాల శాఖ మంత్రి బిసి జనార్ధన్ రెడ్డికి శాసన సభ్యులు వేగేశన నరేంద్ర వర్మ సోమవారం వినతి పత్రం అందజేశారు. సచివాలయంలో ఆయన మంత్రిని కలిశారు. కర్లపాలెం నుండి పెదపులుగువారి పాలెం, కర్లపాలెం నుండి గుడిపూడి, జమ్ములపాలెం, నర్సాయపాలెం రోడ్ల పరిస్థితిని మంత్రికి వివరించారు. నూతన రోడ్ల నిర్మాణంతో పాటు అవసరమైన రహదారుల మరమ్మత్తులకు తగిన నిధులు మంజూరు చేయాలని ప్రతిపాదనలనలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు.

ప్రమాణ స్వీకారం చేస్తున్న దేవస్థాన పాలకవర్గం

పాలకవర్గ ప్రమాణస్వీకారం

ప్రజాశక్తి - అద్దంకి

సింగరకొండ శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం నూతన ధర్మకర్తల మండలి ప్రమాణ స్వీకారం దేవాదాయ శాఖ పరిశీలకులు ఎం వెంకటేశ్వరరావు సోమవారం చేయించారు. ధర్మకర్తల మండలి అధ్యక్షులు గుంజి శ్రీనివాసరావు తోపాటుగా సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా అధ్యక్షులు గుంజి శ్రీనివాసరావు మాట్లాడుతూ దేవస్థానం అభివృద్ధికి తన శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని అన్నారు. దాతల సహాయ సహకారంతో దేవస్థానంలో మౌలిక వసతులు మరింత మెరుగు పర్చేందుకు కృషి చేస్తానని అన్నారు. సభ్యులతో చర్చించి దేవస్థానంలో అన్నదానం నిర్వహించేందుకు ప్రభుత్వ సహకారం తీసుకుంటామని అన్నారు. ప్రసాదాల్లో నాణ్యత పాటించి భక్తులకు అందించే విధంగా చర్యలు చేపడతామని అన్నారు. కార్యక్రమంలో దేవస్థానం కార్యనిర్వాహణ అధికారి మద్దినేని శ్రీనివాసరావు నూతన ధర్మకర్తల మండలి కుటుంబ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

పాఠశాల్లో గ్రావెల్ పరచిన దృశ్యం

అభివృద్ధి పనుల నిర్వహణ

ప్రజాశక్తి - పంగులూరు

మండలంలోని నూజిల్లపల్లి మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలకు ఆ గ్రామానికి చెందిన మద్దినేని కృష్ణ చైతన్య గ్రావెల్, సిమెంట్ తూములు అందజేశారు. వర్షపు నీరు వెళ్ళటానికి సిమెంట్ తూములు వేసి గ్రావెల్ పరిచినట్లు ప్రధానోపాధ్యాయులు జె వెంకటేశ్వరరావు తెలిపారు. పాఠశాల నడకమార్గంలో వర్షం కురిసినప్పుడు నీరు నిలబడి విద్యార్థులు, ఉపాధ్యాయుల రాకపోకలకు ఆటంకంగా మారిందని తెలిపారు. ఇది గమనించిన గ్రామస్తులు మద్దినేని కృష్ణ చైతన్యకు తెలియచేయటంతో గ్రావెల్, సిమెంటు తూములు అందజేశారని తెలిపారు. నీరు వెళ్ళటానికి తూములు వేసి, పైగా గ్రావెల్ పర్చటంతో ఇప్పుడు సమస్య తీరిందని తెలిపారు. ఈ సందర్భంగా కృష్ణ చైతన్యకు హెచ్ఎం వెంకటేశ్వరరావు, ఉపాధ్యాయులు బి లావణ్య, కేమా వీరాంజనేయులు, వేల్పుల ఏడుకొండలు ధన్యవాదాలు తెలిపారు.

స్మార్ట్ మీటర్లకు వ్యతిరేకంగా నేడు నిరసన

కరపత్రాలు పంచుతున్న సిపిఎం నాయకులు

ప్రజాశక్తి - అద్దంకి

విద్యుత్ చార్జీల నిలువ దోపిడీని వెంటనే ఆపాలని ప్రజా సంఘాల ఆధ్వర్యంలో పట్టణంలోని వ్యాపార దుకాణాల వద్ద కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా స్మార్ట్ మీటర్లు వ్యతిరేకిస్తూ ఈనెల 5న ఆర్టీసీ బస్టాండు సెంటర్లో నిరసన తెలియజేయాలని ప్రజా సంఘాల నాయకులు తంగిరాల వెంకటేశ్వర్లు కోరారు. ప్రజలను మోసం చేసిన గత సిఎంను ఓటు ద్వారా ఇంటివద్దె కూర్చోబెట్టారని అన్నారు. ఈ ప్రభుత్వానికి కూడా అదే గతి పట్టనున్నట్లు హెచ్చరించారు. గత ప్రభుత్వం 9సార్లు విద్యుత్తు చార్జీలు పెంచి ప్రజలను దోచుకుతుందని, ప్రస్తుతం టిడిపి ప్రభుత్వం కరెంటు చార్జీలు పెంచమని ప్రజలకు చెప్పి వైసిపి కన్నా ఎక్కువ బాదుతున్నారని అన్నారు. ఎప్పుడో వాడుకున్న విద్యుత్తుకు సద్దుబాటు చార్జీలు వసూలు చేయడం అన్యాయమని అన్నారు.

చీరాల : విద్యుత్ స్మార్ట్ మీటర్లు వ్యతిరేకించాలని, ట్రూ ఆఫ్ చార్జీలు రద్దు చేయాలని, సేకి ఒప్పందాలు రద్దు చేయాలని కోరుతూ ఈనెల 5న విద్యుత్ డిఈఈ కార్యాలయం వద్ద జరిగే నిరసన ధర్నా జయప్రదం చేయాలని వామపక్ష, ప్రజా సంఘాల నాయకులు కోరారు. స్థానిక గడియారం సెంటర్లో కరపత్రాలు పంచారు. కార్యక్రమంలో సిపిఎం కార్యదర్శి ఎన్ బాబురావు, కొత్తపేట మాజీ సర్పంచ్ ఊటుకూరు వెంకటేస్వర్లు, చుండూరు వాసు, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి బత్తుల సామెల్, చేనేత జన సమైక్య నాయకులు మాచర్ల మోహనరావు, ఎరుకుల కుల పోరాట సంఘం నాయకులు మోహన్ కుమార్ ధర్మ, దేవర వెంకటేశ్వర్లు, శేషయ్య, పైడయ్య, ప్రకాష్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎన్ మోహన్ కుమార్ ధర్మ

దేశ విదేశాల్లో కళాశాల ఖ్యాతి పెంచాలి

సెయింట్ ఆన్స్ కళాశాల వ్యవస్థాపక ఛైర్మన్, మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరరావు

ప్రజాశక్తి - వేటపాలెం

సెయింట్ ఆన్స్ ఇంజనీరింగ్ కళాశాల ఖ్యాతి దేశ, విదేశాల్లో పెంచాలని వ్యవస్థాపక ఛైర్మన్, మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరరావు అన్నారు కళాశాల ప్రాంగణంలో బిటెక్ మొదటి సంవత్సరంలో విద్యార్థి పరిచయ కార్యక్రమం సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. కాకినాడ జెఎన్‌టియు మాజి విసి కెవిఎస్‌జి మురళీ కృష్ణ, సెక్రటరీ వనమా రామకృష్ణారావు, రెస్పాండెంట్ శ్రీమంతుల లక్ష్మణరావు, ప్రిన్సిపాల్ కె. జగదీష్ బాబు మాట్లాడారు. బిటెక్ చదువుకు తమ కాలేజీని ఎంచుకోవటం ఉత్తమని అన్నారు. అంకిత భావంతో పనిచేసే అధ్యాపకులు, సకల సౌకర్యాలతో విద్యార్థులకు మంచి భవష్యత్తు నిర్మిస్తుందని తెలిపారు. ఎక్రిడిటేషన్స్, కళాశాల్లో విద్యార్థులకు ఉద్యోగ కల్పన గురించి వివరించారు. కళాశాల్లో 250 మంది అధ్యాపకులు పనిచేస్తున్నారుని తెలిపారు. వారిలో 50 మంది పిహెచ్‌డి విద్యార్హత కలిగి ఉన్నారని తెలిపారు, విద్యార్థులకు అన్ని విషయాల్లో యాజమాన్యం, అధ్యాపకుల సహాయ సహకారం ఉంటుందని తెలిపారు. కళాశాల ఛైర్మన్ వనమా రాఘవేంద్రరావు, వైస్ ఛైర్మన్ బి ఫణిరాజు, కాకినాడ జెఎన్‌టియు మాజి విసి కెవిఎస్‌జి మురళీకృష్ణ, ఇన్‌చార్జి ఎస్ అమర్‌నాథ్, అత్తలూరి ఉమామహేస్వరరావు, పరిటాల సత్యనారాయణ, డాక్టర్ సి సుబ్బారావు, మేనేజర్ ఆర్‌వి రమణమూర్తి పాల్గొన్నారు.

పావురాలు ఎగురవేస్తున్న వనమ వెంకటేశ్వరరావు

మధ్యాహ్న భోజనం పరిశీలిస్తున్న రమేష్

విద్యా ప్రమాణాల పెంపుకు కృషి

ప్రజాశక్తి - పర్చూరు

ఉపాధ్యాయులు విద్యా ప్రమాణాల పెంపుకు కృషి చేయాలని మైనంపాడు డైట్ అబ్జర్వేషన్ టీం సభ్యుడు పి రమేష్ కోరారు. స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాలను ఆయన సోమవారం పరిశీలించారు.పాఠశాల్లోని తరగతులు, రికార్డులు, అకడమిక్ అంశాలు, పిల్లల హాజరు, విద్యా అభివృద్ధి, మధ్యాహ్న భోజనం వివిధ అంశాలు పరిశీలిం చారు. ప్రార్థన సమయంలో విద్యార్థుల క్రమశిక్షణ, యూనిఫామ్ ధరించిన విధానాన్ని విద్యార్థులు మంచిగా చదువుకొని వృద్ధిలోకి రావాలని ఆకాంక్షించారు. క్రమ శిక్షణతో కూడిన విద్య అభ్యసించాలని చెప్పారు. ఉపాధ్యా యులకు సూచనలు ఇచ్చారు. కార్యక్రమంలో ఎంఈఓలు శివ కోటేశ్వరరావు, వెంకటరామయ్య, హెచ్ఎం నాగిరెడ్డి, నాగ మణి, సిఆర్పిలు ఉమామహేశ్వరరావు, సాయి పాల్గొన్నారు.

వ్యాధుల నివారణకు ప్రత్యేక చర్యలు

ప్రజాశక్తి - బాపట్ల

వర్షాకాలంలో దోమలు అధికంగా ప్రజలే అవకాశం ఉన్నందున దోమకాటుతో మలేరియా, డెంగీ, బోదకాలు, టైఫాయిడ్ వంటి కీటక జనిత వ్యాధులు ప్రబలకుండా వైద్య ఆరోగ్య సిబ్బంది క్షేత్రస్థాయిలో ప్రత్యేక చర్యలు చేపట్టాలని వైద్య ఆరోగ్య శాఖ జిల్లా అధికారి డాక్టర్ ఎస్ విజయమ్మ అన్నారు. పట్టణంలోని ఎన్జీఓ హోంలో ల్యాబ్ టెక్నీషియన్ల సమీక్షా సమావేశం సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పల్లెలు, పట్టణాల్లో పారిశుధ్యంపై ప్రత్యేక చర్యలు చేపట్టే విధంగా పంచాయతీ, మున్సిపల్ పారిశుధ్య సిబ్బందితో సమావేశాలు నిర్వహించాలని చెప్పారు. పరిశుభ్రతపై చర్యలు చేపట్టాలని అన్నారు. జిల్లా మలేరియా ఇన్ ఇంచార్జ్ అధికారిగా భాధ్యతలు స్వీకరించిన డాక్టర్ చుక్క రత్న మన్మోహన్ మాట్లాడుతూ అపరిశుభ్రంగా ఉన్న ప్రాంతాల్లో పారిశుద్ధ్య విభాగం సమన్వయంతో ముందుకు వెళ్లాలని సిబ్బందికి సూచించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో క్షేత్రస్థాయి వైద్య ఆరోగ్య సిబ్బంది జ్వరాలు ఉన్న వారిని గుర్తించటం, రక్త నమూనాలు సేకరించి సంబంధిత ఆరోగ్య కేంద్రం లేబరోటరీలకు అందించాలని అన్నారు. అలసత్వం వహించే ఆరోగ్య సిబ్బందిపై శాఖా పరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. కార్యక్రమంలో ల్యాబ్ టెక్నీషియన్లు, సబ్ యూనిట్ అధికారులు, హెల్త్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న డిఎం అండ్ హెచ్ఒ విజయమ్మ

మైనర్లకు కౌన్సిలింగ్ ఇస్తున్న ఎస్ఐ జివి చౌదరి

మైనర్లకు వాహనాలు ఇవ్వొద్దు

ప్రజాశక్తి - పర్చూరు

తల్లిదండ్రులు మైనర్లకు ద్విచక్ర వాహనాలు ఇవ్వొద్దని ఎస్ఐ జివి చౌదరి సూచించారు. ఇంకొల్లు రోడ్లలో సోమవారం వాహనాలు తనిఖీలు చేశారు. డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడుపుతున్న మైనర్లకు కౌన్సిలింగ్ ఇచ్చారు. కార్లు తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడప వద్దని చెప్పారు. మైనర్లు ద్విచక్ర వాహనాలు నడపడం చేతకాక రోడ్డు ప్రమాదాలకు గురవుతున్నారని చెప్పారు. కొన్ని సందర్భాల్లో ప్రాణాలు కోల్పోతున్నారని అన్నారు. దీనివల్ల తల్లిదండ్రులు మానసిక క్షోభ అనుభవిస్తారని చెప్పారు. తల్లిదండ్రులు జాగ్రత్తలు వహించాలని తెలిపారు. మైనర్లకు వాహనాలు ఇచ్చిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అతివేగంతో వాహనాలు నడపడం వల్ల అదుపుతప్పి రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని చెప్పారు. ద్విచక్ర వాహన దారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని చెప్పారు. కారులో ప్రయాణం చేసే వారు సీట్ బెల్ట్ ధరించాలని చెప్పారు. కొంతమంది వాహనాల్లో మత్తు పదార్థాలు తరలిస్తున్నారని, తనిఖీల్లో దొరికితే వారిపై, అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడే వారిపై చట్టపరమైన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. తనిఖీల్లో ట్రైనీ ఎస్ఐ పి గోపి, సిబ్బంది పాల్గొన్నారు.

గ్రీవెన్స్‌ను సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాశక్తి - రేపల్లె

ప్రజా సమస్యల పరిష్కార వేదికను సద్వినియోగం చేసుకోవాలని ఆర్‌డిఒ ఎన్ రామలక్ష్మి తెలిపారు. సోమవారం జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అర్జీలు స్వీకరించారు. రేపల్లె మండలం పోటుమేరక గ్రామ కాపరస్తులైన అమ్మిశెట్టి బరుండా సంజయ్ గ్రామంలో అస్సైన్మెంట్ భూమి తన తండ్రికి మంజూరు చేసి ఉన్నారని, సదరు భూమిని 22 (ఎ) జాబితా నుండి తొలగించి తన పేరుపై ఆన్లైన్ చేయాలని కోరినట్లు తెలిపారు. రేపల్లె పట్టణంనుండి కొక్కిలిగడ్డ వెంకటేశ్వరరావు ఆర్ అండ్ బి రోడ్లపై దమ్ము చక్రాలు తిరుగుచున్నందున రోడ్లు దెబ్బతింటున్నాయని, ఇంజనీర్ల పర్యవేక్షణ కొరవడినదని, దమ్ము చక్రాలు వాహనాలు తిరగకుండా చర్యలు తీసుకోవాలని కోరారు.

అర్జీలు స్వీకరిస్తున్న ఆర్డీఒ రామలక్ష్మి

హాస్టల్ వార్డెన్‌పై చర్యలు తీసుకోవాలి : ఎస్ఎఫ్ఐ

ప్రజాశక్తి-చీమకుర్తి

సాంఘిక సంక్షేమ శాఖ బాలికల వసతి గృహ వార్డెన్‌పై శాఖాపరమైన చర్యలను తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బండి వీరాస్వామి, సహాయ కార్యదర్శి దేవరాజులు డిమాండ్ చేశారు. సోమవారం వారు తహశీల్దార్ ఆర్.బ్రహ్మయ్యకు ఈ మేరకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్సీ హాస్టల్ సమస్యలను నిలయంగా మారిందని, రుచికరమైన భోజనం అందటం లేదని, కనీసం మంచినీటి వసతి కూడా లేదని, కిటికీలకు మెస్సులు కూడా లేవని పేర్కొన్నారు. వార్డను ఎప్పుడూ అందుబాటులో ఉండదని, విద్యార్థుల సమస్యలు చెప్పుకోవాలన్న, ఆమె అందుబాటులో ఉండదని తెలిపారు. విద్యార్థుల సమస్యలు చెప్పాలన్న ఆమె అందుబాటులో లేకపోవడం వల్ల విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని తల్లిదండ్రులు కూడా చెబుతున్నారన్నారు.

తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న ఎస్ఎఫ్ఐ నేతలు

చివరికి రాత్రి వేళ విద్యార్థిని జుట్టుకత్తిరించడం దారుణమన్నారు. పేద ఆడపిల్లల విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న వారిని శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

విద్యార్థులకు రక్షణ కల్పించండి: దళిత ప్రజా సంఘాలు

స్థానిక సాంఘిక సంక్షేమ శాఖ బాలికల హాస్టల్‌లో విద్యార్థులకు రక్షణ కల్పించాలని, విద్యార్థులకు భరోసా కల్పించాలని దళిత ప్రజా సంఘాల నాయకులు తహసిల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. వారు మాట్లాడుతూ హాస్టల్‌లో ఎస్సీ ఎస్టీ బీసీ విద్యార్థులే చదువుతున్నారని, జుట్టు కత్తిరింపు సంఘటనతో ఇప్పటికే 150 మంది విద్యార్థినిలు భయాందోళనతో ఇళ్లకు వెళ్లారని పేర్కొన్నారు. వారికి, వారి తల్లిదండ్రులకు భరోసా కల్పించి చదువులకు ఎలాంటి ఆటంకం కలగకుండా నమ్మకం కలిగించాలన్నారు. హాస్టల్లో వసతులు కల్పించాలని, పర్యవేక్షణ మెరుగుపరచాలని, విద్యా సంవత్సరం నష్టపోకుండా చూడాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో హెల్ప్ సంఘాల నాయకులు బండ్ల డేవిడ్, అంజయ్య, ప్రభాకర్ రావు, కోటేశ్వరరావు పాల్గొన్నారు.

నిరసన తెలియజేస్తున్న కార్మికులు

మున్సిపల్ కార్మికుల నిరసన

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

నగరపాలక సంస్థ పరిధిలో పనిచేస్తూ మరణించిన పారిశుధ్య కార్మికుల కుటుంబ సభ్యులకు, 60 ఏళ్ల నిండి రిటైర్డ్ అయిన కార్మికుల స్థానాల్లో వారి కుటుంబ సభ్యులకు ఉపాధి కల్పించాలని డిమాండ్ చేస్తూ నిరసన తెలిపారు. నగరంలోని అన్ని మస్టర్ పాయింట్ల వద్ద కార్మికులు విధులు నిలిపి సోమవారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సిఐటియు నగర కార్యదర్శి టి.మహేష్ మాట్లాడుతూ గత ప్రభుత్వం లాగే ప్రస్తుత కూటమి ప్రభుత్వం కూడా కార్మికుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. 20 ఏళ్లుగా పని చేస్తున్న కుటుంబ సభ్యులకు ఉపాధి కల్పించకుండా, కూటమి ప్రభుత్వం తమ కార్యకర్తలకే పోస్టులు కేటాయించడం దుర్మార్గమన్నారు. ఒంగోలు కార్పొరేషన్‌లో ఇప్పటికే 115 మంది మేస్త్రీలను తొలగించినట్లు తెలిపారు. వారి స్థానంలో కూటమి తతమ కార్యకర్తలను మేస్త్రీలుగా, సూపర్‌వైజర్లుగా నియమించడమేంటని ఆయన ప్రశ్నించారు. యూనియన్ జిల్లా కార్యదర్శి కె. శ్రీనివాసరావు మాట్లాడుతూ చెత్తసేకరణ వాహనాలను డ్రైవర్లను తొలగించడంతో చెత్త సేకరణ పూర్తిగా కార్మికులపై పడిందన్నారు. తొలగించిన మేస్త్రీలను తిరిగి విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జి.నరసింహ, టి.విజయమ్మ, రాష్ట్ర నాయకులు రత్నకుమారి, కె.సామ్రాజ్యం, ఎ రాములు, కె.మోహన్ రావు, ఎద్దు రవి, ఎం.బాబు, ఆర్ శ్రీనివాసరావు, ఎం.లక్ష్మీకాంతం, కె.సుబ్బారావు, కె.వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

మెటీరియల్ పంపిణీ చేస్తున్న మంత్రి స్వామి

ఎంబీబీఎస్ సీట్లే లక్ష్యంగా కృషి చేయాలి

మంత్రి డోలా శ్రీబాలవీరాంజనేయ స్వామి

'గురుకుల' విద్యార్థులకు మెటీరియల్ అందజేత

ప్రజాశక్తి -శింగరాయకొండ

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు ఎంబిబిఎస్ జేఈఈ సీట్లు సాధించే విధంగా విద్యను అందిస్తున్నట్లు రాష్ట్ర సాంఘిక, సంక్షేమ సచివాలయాల శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి అన్నారు. సోమవారం రాత్రి శింగరాయకొండలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పి.నారాయణ అందించిన ఉచిత ఐఐటి నీట్ మెటీరియల్‌ను విద్యార్థినిలకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నారాయణ విద్యాసంస్థల నుంచి ఈ మెటీరియల్‌ను రాష్ట్రంలో గురుకుల పాఠశాలలకు రావడం జరిగిందన్నారు. ఈ మెటీరియల్ ఆధారంగా ఐఐటి నీట్‌లో విద్యార్థులు విజయం సాధించే విధంగా ముందుకు పోతున్నామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 10 పాఠశాలల్లో ఈ కోచింగ్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కుప్పం, పిఠాపురం, విశాఖపట్నం, శింగరాయకొండ లాంటి గురుకుల పాఠశాలలోనే ఈ కోచింగ్ ఉంటుందన్నారు. రాష్ట్రంలో ప్రత్యేకంగా ఐఐటి నీట్ కోచింగ్ సెంటర్‌లో ఉన్న పాఠశాలకు వసతుల కోసం అదనంగా కోటి రూపాయలతో అభివృద్ధి పనులు చేపడుతున్నామన్నారు. పాఠశాలలో మెనూ, భోజన వసతులతో పాటు మరుగుదొడ్ల శుభ్రత గురించి అక్కడ ఉన్న విద్యార్థులు ద్వారా అడిగి తెలుసుకున్నారు. గురుకుల పాఠశాల విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేసిన మంత్రి నారాయణకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గురుకుల పాఠశాల జిల్లా కోఆర్డినేటర్ డి.జయ, డిప్యూటీ తహశీల్దార్ ప్రసాద్, ఎంపీడీవో జీవి కృష్ణారావు తదితరులు ఉన్నారు.

పాత నేరస్తులపై నిరంతరం నిఘా

ఎస్ఐ కృష్ణ పావని

ప్రజాశక్తి-వెలిగండ్ల

పాత నేరస్తులపై నిరంతరం నిఘా పెట్టినట్లు ఎస్ఐ కృష్ణ పావని తెలిపారు. సోమవారం వెలిగండ్ల పోలీస్ స్టేషన్‌లో పాత నేరస్తులకు కౌన్సిలింగ్ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వెలిగండ్ల పోలీస్‌స్టేషన్ పరిధిలో శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. బాలికలపై అఘాయిత్యాలు జరగకుండా ఉండడానికి శక్తి టీం శక్తి వారియర్స్‌ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. బాలికలను వేధిస్తే నూతన చట్టాల ప్రకారం కఠిన చర్యలు ఉంటాయన్నారు. కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

జర్నలిస్టుల పెండింగ్ సమస్యలు పరిష్కరించండి

జేసీకి ఎపిడబ్ల్యుజెఎఫ్ జిల్లా కమిటీ వినతి

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

జిల్లాలో జర్నలిస్టుల పెండింగ్ సమస్యలు పరిష్కరించాలని ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ జిల్లా కమిటీ నేతలు డిమాండ్ చేశారు. వర్కింగ్ జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోరుతూ ఎపిడబ్ల్యుజెఎఫ్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం డిమాండ్స్ డే కార్యక్రమం నిర్వహించారు. అనంతరం మీకోసం కార్యక్రమంలో సంయుక్త కలెక్టర్ ఆర్.గోపాలకృష్ణను కలసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎపిడబ్ల్యుజెఎఫ్ జిల్లా నాయకులు మాట్లాడుతూ సుదీర్ఘకాలంగా పెండింగ్‌లోని జర్నలిస్టుల ఇంటి స్థలాల కేటాయింపు, పెన్షన్ చెల్లింపు, అక్రిడిటేషన్ల జారీకి చర్యలు తీసుకోవాలని కోరారు. మీడియాలోని ప్రస్తుత పరిస్థితిని అధ్యయనం చేసేందుకు వీలుగా మీడియా కమిషన్ ఏర్పాటు చేయాలని, జర్నలిస్టుల అవార్డులను ప్రదానం చేయాలని, రాష్ట్ర, కేంద్రంలో వద్ద జర్నలిస్టుల కోసం వృద్ధాశ్రమం నిర్మాణం అంశాలపై వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.

జెసికి వినతిపత్రం అందజేస్తున్న జర్నలిస్టులు

స్పందించిన జెసి రోణంకి గోపాలకృష్ణ జర్నలిస్టుల పెండింగ్ సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఎపిడబ్ల్యుజెఎఫ్ జిల్లా మాజీ కార్యదర్శి ఎస్‌వి బ్రహ్మం, జిల్లా గౌరవాధ్యక్షులు వి.భక్తవత్సలం, మీడియా కోఆర్డినేటర్ ఎల్.రాజా, ప్రజాశక్తి డెస్క్ ఇన్‌చార్జి ఆర్.తారకరామారావు, మీడియా కెమెరామెన్ అసోసియేషన్ అధ్యక్షులు వి.నాగేశ్వరరావు, జర్నలిస్టులు తిరుపతిరెడ్డి, శ్రీనివాసరావు, ఎస్.సురేష్ కుమార్ పాల్గొన్నారు.

తల్లిపాలతో బిడ్డకు ఆరోగ్యం

ప్రజాశక్తి-దర్శి : ఐసిడిఎస్ ప్రాజెక్టు సూపర్‌వైజర్ సిహెచ్.సుభాషిని ఆధ్వర్యంలో సోమవారం ప్రకాశం జిల్లా దర్శి పురపాలక సంఘం పరిధిలోని రామాలయంగుడి, శివాలయం స్ట్రీట్ అంగన్‌వాడి కేంద్రాలలో తల్లిపాల వారోత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా దర్శి ఐసీడీఎస్ ప్రాజెక్టు సూపర్‌వైజర్‌లు చేతి సుభాషిని, అనురాధలు మాట్లాడుతూ పుట్టిన పిల్లలకి తల్లిపాలు తప్పని సరిగా ఇవ్వాలని, డబ్బా పాలు వాడరాదని అప్పుడే బిడ్డ పుష్టికరంగా ఉంటారని తెలిపారు. తల్లి తమ బిడ్డలకు మురిపాలు మరిచిపోకుండా ఇవ్వాలని అప్పుడే బిడ్డ క్షేమంగా, దృఢంగా ఉంటారని వారు పేర్కొన్నారు. అనంతరం తల్లి పాలు ముద్దు, డబ్బా పాలు వద్దు అనే నినాదంతో తల్లులతో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్స్ నాగజ్యోతి, రవణమ్మ, విజయమ్మ, ఎంఎస్‌కె. సరస్వతి, ఆశావర్కర్ మాధవి తదితరులు పాల్గొన్నారు.

మూల్యాంకనం పుస్తకాలు అందజేత

ప్రజాశక్తి-సిఎస్‌పురం రూరల్ : మూల్యాంకనం పుస్తకాల ద్వారా విద్యార్థుల సమగ్ర విశ్లేషణకి అవకాశం ఉంటుందని ఎంఈఓలు జె.ప్రసాద్ రావు, రాజాల కొండారెడ్డి అన్నారు. మండలంలోని పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు మూల్యాంకనం పుస్తకాలను సోమవారం పంపిణీ చేశారు. ఒక్కో విద్యార్థికి ఎన్ని సబ్జెక్టులు ఉంటే అన్ని మూల్యాంకనం పుస్తకాలు ఇస్తామని ఆ పుస్తకాలలోనే పరీక్షలు రాయించి, మూల్యాంకనం చేసి మార్కులు అప్‌లోడ్ చేయాల్సి ఉంటుందన్నారు. విద్యార్థుల అభ్యసన స్థాయిలు క్షుణ్ణంగా పరిశీలించడానికి అసెస్మెంట్ బుక్ లెట్స్ ఉపయోగపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఐఎస్ కోఆర్డినేటర్ దీప్తి, డేటా ఆపరేటర్ ప్రవీణ్, హెచ్ఎంలు, సీఆర్పీలు పాల్గొన్నారు.

హాస్టల్‌ను పది రోజుల్లో ప్రారంభిస్తాం

ప్రజాశక్తి-సిఎస్‌పురం : శీలంవారిపల్లిలో పూర్తయిన కెజిబివి టైప్ 4 బాలికల హాస్టల్‌ను పది రోజుల్లో ప్రారంభించనున్నట్లు ఎంఇఓ రాజాల కొండారెడ్డి తెలిపారు. సోమవారం ఆయన కోవిలంపాడు యూపీ పాఠశాలను, శీలంవారిపల్లి హైస్కూల్‌ను తనిఖీ చేశారు. బాలికల హాస్టల్‌కు అన్ని వసతులు కల్పన, సామగ్రి సరఫరా పూర్తి అయిందన్నారు. వార్డెన్ నియామకం జరగగానే హాస్టల్ ప్రారంభిస్తామన్నారు. శీలంవారిపల్లి పాఠశాలలో ఇంటర్మీడియేట్ విద్యార్థులకు, పాఠశాల విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనం పరిశీలించారు. నాణ్యతతో కూడిన బియ్యం వల్ల భోజనం చాలా బాగుంటుందని విద్యార్థులు సంతృప్తి వ్యక్తం చేశారు.

కానిస్టేబుల్ ఫలితాల్లో ప్రతిభ

ప్రజాశక్తి-కొనకనమిట్ల

బాలవెంకటేశ్వర్లు

మర్రిపాలెం గ్రామానికి చెందిన ముప్వా బాలవెంకటేశ్వర్లు ఆంధ్రప్రదేశ్ పోలీసు కానిస్టేబుల్ ఫలితాలలో జిల్లా స్థాయిలో ఓపెన్ కేటగిరిలో 35వ ర్యాంక్ సాధించాడు. మార్కాపురం సాధన డిగ్రీ కళాశాలలో డిగ్రీ పూర్తి చేసిన అనంతరం కాకినాడలో శ్యామ్ ఇనిస్టిట్యూట్‌లో కోచింగ్ తీసుకొని ప్రిపేర్ అయ్యాడు.

సాయికుమార్

గోరా రమణయ్య

ఏడుకొండలు

నాగరాజు

మంచాల నాగయ్య

కానిస్టేబుల్ ఉద్యోగాలకు ఎంపిక

ప్రజాశక్తి-దొనకొండ : దొన కొండ మండలానికి చెందిన ఐదుగురు యువకులు ఉద్యోగాలకు ఎంపికయ్యారు. పోలీస్ కానిస్టేబుల్ ఉద్యోగం ఎంపిక నిమిత్తం ఈ ఏడాది జనవరి నెలలో నిర్వహించిన ఈవెంట్స్‌లో ఎంపికైన అభ్యర్థులకు జూన్ 1వ తేదీన నిర్వహించిన రాత పరీక్ష ఫలితాలను ప్రభుత్వం ఇటీవల విడుదల చేసింది. ఆ ఫలితాల్లో దొనకొండ మండలం, గుట్టమీదపల్లి గ్రామానికి చెందిన అనిశెట్టి సాయికుమార్, ఇండ్లచెరువుకు చెందిన గోరా రమణయ్యలు సివిల్ కానిస్టేబుల్స్‌గా ఎంపికయ్యారు. రామాపురంకు చెందిన దుగ్గెంపూడి ఏడుకొండలు, కొచ్చెర్లకోటకు చెందిన మట్టం నాగరాజు, వల్లపునేనిపల్లికు చెందిన మంచాల నాగయ్యలు ఏపీఎస్‌పీ కానిస్టేబుల్స్‌గా ఎంపికయ్యారు. కష్టపడినందుకు వారి శ్రమకు ఫలితం దక్కిందని బంధువులు, స్నేహితులు, గ్రామస్తులు వారిని అభినందించారు. పోలీస్ ఉద్యోగం రూపంలో ప్రజలకు సేవలందించే భాగ్యం కల్గిందని పోలీసులుగా ఎంపికైన యువకులు సంతోషం వ్యక్తం చేశారు.

శ్రీనివాసరావుకు నివాళులర్పిస్తున్న మంత్రి గొట్టిపాటి

టిడిపి నాయకుడు శ్రీనివాసరావు ఆత్మహత్య

ప్రజాశక్తి - పంగులూరు

మండలంలోని తూర్పు తక్కెళ్ళపాడు తెలుగుదేశం నాయకుడు పచ్చవ శ్రీనివాసరావు (61) సోమవారం ఆత్మహత్యకు పాల్పడ్డాడు. పొలంలో వేప చెట్టుకు ఉరివేసుకొని మరణించినట్లు రేణింగవరం ఎస్ఐ వినోద్ బాబు తెలిపారు. శ్రీనివాసరావు గత మూడు దశాబ్దాలుగా తెలుగుదేశం నాయకునిగా పనిచేస్తున్నారు. తూర్పు తక్కెళ్ళపాడు సర్పంచిగా, సొసైటీ ఉపాధ్యక్షునిగా పని చేశారు. గ్రామంలో టిడిపికి మంచి పట్టున్న నాయకునిగా పనిచేస్తున్నారు. పెద్దగా చదువు లేకపోయినా రాజకీయాల పట్ల ఎంతో మక్కువ చూపేవ్యక్తి ఆత్మహత్య చేసుకోవటం సంచలనంగా మారింది. ఆయన మరణించాడన్న వార్త తెలియటంతో మండలంలోని పలువురు తెలుగుదేశం నాయకులు గ్రామానికి చేరుకున్నారు. ఆయనకు నివాళులు అర్పించారు. ఆయనకు భార్య, కుమార్తె, కుమారుడు ఉన్నారు. కుమార్తె, కుమారునికి వివాహాలు అయ్యాయి. శ్రీనివాసరావు ఆత్మహత్య చేసుకోవటానికి కారణాలు తెలియలేదు. మృతదేహానికి అద్దంకి ప్రభుత్వ ఆసుపత్రిలో పోస్టు మార్టం అనంతరం గ్రామానికి తీసుకొచ్చారు. విషయం తెలుసుకున్న మంత్రి గొట్టిపాటి రవికుమార్ గ్రామానికి చేరుకుని శ్రీనివాసరావు మృత దేహానికి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు.

అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి

ప్రజాశక్తి - మార్టూరు రూరల్

అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి చెందిన ఘటన మార్టూరు సమీపంలోని ద్రోణాదుల వైన్ షాపుల వద్ద సోమవారం వెలుగు చూసింది. గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. మృతుడు ఇంకొల్లు మండలం నాగండ్ల ఎస్సీ కాలనీకి చెందిన సైకిల్ మెకానిక్ మురికిపూడి విజయ శేఖరరావు(64)గా పోలీసులు గుర్తించారు. అతని బంధువులకు సమాచారం ఇచ్చారు. పోస్టు మార్టం నిమిత్తం మృతదేహాన్ని మార్టూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. ఆదివారం ఉదయం నాగండ్లలోని ఇంటి నుంచి మరొక యువకుడితో బయటకు వెళ్లిన వ్యక్తి ద్రోణాదుల వైన్ షాపుల వద్ద అనుమానాస్పద స్థితిలో మృతి చెందడంతో నాగండ్ల నుండి బంధువులు మార్టూరు ప్రభుత్వ వైద్యశాలకు చేరుకున్నారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

వైసీపీ ఆధ్వర్యంలో గుర్రపు డెక్క తొలగింపు

ప్రజాశక్తి - భట్టిప్రోలు

కనగాల అప్లుయెంట్ మురుగు కాలువలో గుర్రపు డెక్క తొలగింపు పనులను జెసిబి ద్వారా జరిపించేందుకు వైసిపి ఆర్టిఐ మండల అధ్యక్షులు కౌతరపు శ్రీనివాసరావు సోమవారం ప్రారంభించారు. మాట్లాడుతూ వైసిపి ఇన్‌ఛార్జి అశోక్ బాబు జల దీక్ష ద్వారా పనులు ప్రారంభించేందుకు అధికారులు సిద్ధమైనప్పటికీ స్థానిక టిడిపి నాయకులు ఓర్వలేక పనులు నిలుపుదల చేయించారని ఆరోపించారు. అయినప్పటికీ అశోక్ బాబు పట్టువీడకుండా రైతులు పక్షాన గుర్రపు డెక్క తొలగిం చేందుకు నిరాహార దీక్ష చేపట్టారని అన్నారు. గుర్రపు డెక్క తొలగించేందుకు ప్రభుత్వం ముందుకు రాకపోవడంతో వైసిపి ఆధ్వర్యంలో పనులు చేసేందుకు అనుమతి ఇవ్వా లని మురుగు నీటి పారుదల అధికారులకు దరఖాస్తులు చేసుకున్నట్లు తెలిపారు. ఈ మేరకు అధికారుల నుండి పనులు జరుపుటకు సూచన ప్రాయంగా అనుమతులు రావడంతో వైసిపి నాయకులు దున్న మధుకు చెందిన జెసిబితో గుర్రపు డెక్క తొలగింపు పనులు ప్రారంభిం చామని అన్నారు. గుర్రపు డెక్క తొలగింపుకు ఆ ప్రాంత రైతులు పార్టీలకు కతీతంగా సహకరించాలని కోరారు. అధికార పార్టీ అడ్డుకొనకపోతే కాలువ చివరి వరకు అడ్డంకులు తొలగించాలని భావిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమం లో వైసిపి నాయకులు బస్సా చింతయ్య, డి మధు పాల్గొన్నారు.

భద్రతా లోపాలతోనే గ్రానైట్ క్వారీలో ప్రమాదం

ప్రజాశక్తి - బల్లికురవ

స్థానిక సత్య కృష్ణ గ్రానైట్ క్వారీలో గత ఆదివారం జరిగిన ఘోర క్వారీ ప్రమాదంలో ఆరుగురు మరణించిన సంగతి పాఠకులకు విధితమే. కేవలం భద్రతా ప్రమాణాలు సరిగ్గా పాటించకపోవడం వలన ఈ ఘటన జరిగినట్లు ప్రత్యక్ష సాక్షులైన కార్మికులు చెబుతున్నారు. ప్రమాద ఘటనకు సంబంధించి పని జరుగుతున్న ప్రదేశంలో 18 మంది కార్మికులు పనిచేస్తున్నప్పుడు అక్కడ ఒక మేట్, సూపర్వైజర్ లేకపోవడం ప్రమాదానికి కారణమని చెబుతున్నారు.. ఈ పరిస్థితి ఇలా ఉంటే ప్రక్కనే ఉన్న ఇంపీరియల్ గ్రానైట్ క్వారీలో 200 అడుగుల ఎత్తులో క్వారీ చేస్తుండడం ఈ ఘటనకు కారణమని ప్రాథమికంగా తెలుస్తుంది. సత్య కృష్ణ గ్రానైట్ క్వారీ ఇంపీరియల్ గ్రానైట్ క్వారీకి 200 అడుగుల లోతుంది. ఈ ప్రాంతంలో క్వారీఇంగ్ చేయాలంటే మైనింగ్ అధికారులు, భద్రత అధికారులు కలిసి చర్చించుకుని ఇద్దరికీ క్వారీ అనుమతులు ఇవ్వాల్సి ఉంది. అవేమీ జరగకుండా క్వారీ పనులు చేసుకోవడానికి ఇద్దరికీ ఒకేసారి అనుమతి ఇచ్చి ఈ ప్రమాదానికి

ప్రమాదానికి కారణమైన గ్రానైట్ క్వారీ

కారణమైనట్లు తెలుస్తుంది. ప్రతి ఏటా భద్రతా వారోత్సవాల పేరిట పేరుకు మాత్రమే భద్రతా వారోత్సవాలు జరుపుతున్నారే కానీ అక్కడ ఏ మేరకు భద్రత ఉన్నదో అధికారులు పట్టించుకున్న దాఖలు లేవు. క్వారీ యాజమాన్యాలు సమర్పించే మామూళ్లతో అధికారులు ఇష్టారీతిన క్వారీలకు అనుమతులు ఇవ్వడంతో తరచూ ప్రమాదాలు సంభవిస్తున్నాయనే ఆరోపణలు ఉన్నాయి. ప్రమాదం జరిగినప్పుడు అయ్యో ప్రమాదం జరిగిందాని విచారం వ్యక్తం చేయడం తప్ప ఆ తర్వాత ఎలాంటి చర్యలు ఉండటం లేదు. మరలా ప్రమాదాలు జరిగిన క్వారీకి పనులు చేసుకోవడానికి అనుమతులు ఇవ్వడం ఆక్షేపణీయం. అధికారులు ఇప్పటికైనా కళ్ళు తెరిచి భద్రతా ప్రమాణాలు పాటించని క్వారీలకు అనుమతులు నిలిపివేయాలని ప్రజలు కోరుతున్నారు. ఈ పరిస్థితి ఇలా ఉంటే క్వారీల్లో పనిచేసే మేట్, సూపర్వైజర్లకు ఎలాంటి శిక్షణ లేకుండా దొంగ సర్టిఫికెట్లు పెట్టుకుని ఉద్యోగాలు చేస్తున్నట్లు సిబ్బంది సర్టిఫికెట్లపైనా అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సర్టిఫికెట్లు తనిఖీ చేసి సరైన శిక్షణ పొందిన టెక్నికల్ సిబ్బంది ఉన్నారా? లేరాని చూడాల్సిన బాధ్యత మైనింగ్ అధికారులపై ఉంది. మైనింగ్లో భద్రతా ప్రమాణాలు పరిశీలించి సరైన సామర్థ్యం ఉన్న సిబ్బందిని నియమించుకున్న క్వారీలకు మాత్రమే అనుమతులు ఇవ్వాలని కార్మికులు అంటున్నారు. క్వారీల్లో అన్ని పరిశీలించిన తర్వాతనే క్వారియింగ్‌కు అనుమతులు ఇవ్వాలని ప్రజలు కోరుతున్నారు.

తల్లి పాలతోనే పిల్లలకు ఆరోగ్యం

ప్రజాశక్తి - పంగులూరు

మండలంలోని జనకవరం, భగవాన్ రాజుపాలెం గ్రామాల్లోని అంగన్వాడీ కేంద్రాల్లో తల్లిపాల వారోత్సవాలు సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా తల్లులు, గర్భిణీలు, బాలింతలలకు అవగాహన కల్పించారు. సూపర్వైజర్లు జయప్రద, పద్మజా మాట్లాడుతూ తల్లిపాలు బిడ్డకు ఎంతో శ్రేష్టమని, పుట్టిన గంటలోపే ముర్రు పాలు బిడ్డకు ఇవ్వాలని అన్నారు. తల్లిపాలు ఇవ్వటం వలన తల్లికి క్యాన్సర్ వంటి వ్యాధులు రావని చెప్పారు. బిడ్డకు టీకా లాగా పనిచేస్తాయని చెప్పారు. గర్భిణీ స్త్రీలకు శ్రీమంతాలు చేశారు. జనకవరంలో జరిగిన కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్త రాణి, భగవాన్ రాజుపాలెం కార్యకర్తలు పి రజిని, ఎన్ రజిని, నాగ శిరోమణి, ఎఎన్ఎం రామంజమ్మ పాల్గొన్నారు.

కారంచేడు : పుట్టిన పిల్లలకు రెండేళ్ల వరకు తల్లిపాలే ఇవ్వాలని ఐసిడిఎస్ సూపర్వైజర్ హిమబిందు చెప్పారు. కారంచేడు 8వ అంగన్వాడి కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలు సోమవారం నిర్వహించారు. ముర్రుపాల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. శరీరాకృతి యధాస్థితికి వస్తుందని, బిడ్డకి బిడ్డకి వెంటనే గర్భం ధరించకూడ దని అవగాహన కల్పించారు.

పర్చూరు : ఐసిడిఎస్ కార్యాలయం నందు తల్లిపాల వారోత్సవాలు సోమవారం నిర్వహించారు. హెూమియో వైద్యులు డాక్టర్ దాసరి చంద్రశేఖర్ మాట్లాడారు. తల్లి బిడ్డకు పాల ఇవ్వడం వల్ల ఇరువురికి ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయని చెప్పారు. కనీసం 6నెలల తల్లి తన బిడ్డకు పాలు పట్టించాలని చెప్పారు. వీలైతే ఇంకా ఎక్కువ నెలలు ఇవ్వవచ్చని చెప్పారు. దీనివల్ల చక్కని పోషణ, వ్యాధి నిరోధక శక్తి,, మానసిక,

పంగులూరులో తల్లిపాల వారోత్సవాలు

శారీరిక ఎదుగుదల లభిస్తాయని చెప్పారు. తల్లికి రొమ్ము, అండాశయ క్యాన్సర్, టైప్2 డయాబెటిస్, అధిక రక్తపోటు రావని చెప్పారు. అనంతరం బాలింతలకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సిడిపిఓ పి సుభద్ర, తహశీల్దారు పి బ్రహ్మయ్య, సూపర్వైజర్లు దీపా శ్యామ్యూల్, సునంద, రాధా, శిరీష, పద్మ పాల్గొన్నారు.

అమృతలూరు : తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా ఐసిడిఎస్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో పెదపూడిలో శ్రీమంతాలు నిర్వహించారు. కార్యక్రమంలో సిడిపిఓ లక్ష్మీదేవి, సర్పంచ్ ఆనందబాబు, సూపర్వైజర్లు నాంచారమ్మ, విజయలక్ష్మి, రత్నం, అంజలి పాల్గొన్నారు.

చుండూరు : తల్లిపాల వారోత్సవాల్లో సెక్టార్ సూపర్వైజర్ శకుంతల మాట్లాడారు.

నిజాంపట్నం : మండలంలోని పల్లపట్ల సిడిపిఓ అనసూయ ఆధ్వర్యంలో కూచినపూడిలో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్, తెలుగుదేశం నాయకులు ఎల్లయ్య, పీహెచ్సీ డాక్టర్ గౌతమి, సెక్టార్ సూపర్వైజర్లు వెంకటరత్నం, ప్రసూన, స్వరూప రాణి, బిపిసి స్వప్న, మహిళా పోలీసు నాగరాణి పాల్గొన్నారు.

నులిపురుగుల నిర్మూలన గోడ ప్రతుల ఆవిష్కరణ

నులిపురుగులు నిర్మూలించాలి

ప్రజాశక్తి - బాపట్ల

జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమాన్ని జిల్లా వ్యాప్తంగా సమర్థవంతంగా నిర్వహించాలని కలెక్టర్ జె వెంకట మురళి వైద్య, ఆరోగ్య సిబ్బందికి సూచించారు. కలెక్టర్ కార్యాలయంలో నులిపురుగుల నిర్మూలన ప్రచార గోడ ప్రతులను వైద్య ఆరోగ్య అధికారులతో కలిసి సోమవారం ఆవిష్కరించారు. ఈనెల 12 నుండి పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలు, జూనియర్, డిగ్రీ, ఐటిఐ, నర్సింగ్, టెక్నికల్ కళాశాలల్లో ఏడాది నుండి 19 ఏళ్ళలోపు బాల, బాలికలకు ఆల్బెండజోల్ మాత్రలు మింగించాలని అన్నారు. ఆ రోజు మింగని వారికి ఆగస్టు 20న ఇవ్వాలని చెప్పారు. స్త్రీ, శిశు సంక్షేమ శాఖ, విద్యా శాఖ అధికారులు, అంగన్‌వాడి కార్యకర్తలు, ప్రాథమిక, ఉన్నత పాఠశాలల హెచ్ఎంలకు మాత్రలు అందజేయాలని, ఆగష్టు 12న మధ్యాహ్నం భోజనం తర్వాత మింగించాలని అన్నారు. కార్యక్రమంలో వైద్య ఆరోగ్య శాఖ జిల్లా అధికారి ఎస్ విజయమ్మ, ఇమ్యునైజేషన్ జిల్లా అధికారి చుక్క రత్న మన్మోహన్, ఎన్‌సిడిసిడి, ఆర్‌బిఎస్‌కె అధికారి లలిత రాజేశ్వరి, ఎన్‌టిఆర్ వైద్యసేవ జిల్లా కో ఆర్డినేటర్ ప్రవీణ్ పాల్గొన్నారు.

కానిస్టేబుల్‌గా ఎంపికైన పేదింటి బిడ్డ

ప్రజాశక్తి - చీరాల

ఎం పావని మహేశ్వరి

సరైన వనరులు లేకున్నా పోలీసు కావాలన్నా పట్టుదలతో కష్టపడి ఉద్యోగం సాధించి తోటి వారికి మేకపోతుల పావని ఆదర్శంగా నిలిచింది. తండ్రి టైలర్ వృత్తి చేసుకుంటూ కుటుంబం గడుపుతుండగా తల్లి లావణ్య గృహిణిగా సేవలందిస్తున్నారు. తాను పోలీసు కావాలన్న కల నెరవేర్చుకోవడం కోసం చేసిన కష్టం ప్రభుత్వం విడుదల చేసిన పోలీసు కానిస్టేబుల్ల ఫలితాల్లో ప్రతిబింబించింది. పట్టణంలోని 25వ వార్డు ప్రకాష్ నగర్‌లో నివాసం ఉంటున్న టైలర్ వృత్తి చేసుకుంటున్న మేకపోతుల కృష్ణారావు, లావణ్య కూతురు మేకపోతుల పావని మహేశ్వరి డిగ్రీ అనంతరం ఏదైనా ప్రభుత్వ ఉద్యోగం సాధించాలనే పట్టుదలతో పోటీ పరీక్షలకు సిద్ధమయ్యారు. ఈ క్రమంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన కానిస్టేబుల్ పోస్టుల నియామకానికి దరఖాస్తు చేసుకున్న ఆమె పోలీస్ కానిస్టేబుల్ ఉద్యోగానికి అవసరమైన శారీరక దారుఢ్య పరీక్షల్లో ఉత్తీర్ణురాలై రాత పరీక్షలకు అర్హత సాధించి ఉద్యోగం పొందారు. ఆమెను కో ఆప్షన్ సభ్యురాలు కోడూరి నాగజ్యోతి, కోడూరిప్రసాదరెడ్డి, మిత్రులు, బంధువులు అభినందించారు.

విజేతలైన బాల యేసు పాఠశాల విద్యార్థులు

విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి - నగరం

బాల్ బ్యాట్మెంటన్ జిల్లా అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 3న గుంటూరు ఎన్జీఒ క్లబ్‌లో నిర్వహించిన పోటీల్లో పట్టణంలోని బాల యేసు ఇంగ్లీష్ మీడియం పాఠశాల విద్యార్థులు అత్యంత ప్రతిభ కనబరిచి జిల్లా జట్టుకు ఎంపికైనట్లు పాఠశాల కరస్పాండెంట్ సిస్టర్ సునా సోమవారం తెలిపారు. బాలికల జూనియర్ విభాగంలో 9వ తరగతి విద్యార్థులు ఎన్ సమీరా, పి అస్మిత, సబ్ జూనియర్ విభాగంలో ఎం ఎస్తేర్, ఐశ్వర్య జిల్లా జట్టుకు ఎంపికయ్యారని తెలిపారు. ప్రిన్సిపల్ సిస్టర్ సజీవ, పిఇటి వైవి గోపయ్య, కార్యదర్శి షేక్ మీరావాలి అభినందించారు.

నేటి నుండి క్రీడా పోటీలు

ప్రజాశక్తి - బాపట్ల

జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా ఈ నెల 5 నుండి 10 వరకు 22ఏళ్ళ లోపు పురుషులు, మహిళల విభాగం జిల్లా స్థాయి టోర్నమెంట్ 10 క్రీడాంశాల్లో పోటీలు నిర్వహిస్తున్నట్లు జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ క్రీడాభివృద్ధి అధికారి కె పాల్ కుమార్ సోమవారం తెలిపారు. టోర్న మెంట్ క్రీడాంశాల వివరాలను తెలిపారు. 5న చీరాల విఆర్ఎస్‌వైఆర్ఎన్ కళాశాల్లో అథ్లెటిక్స్, 6న బాపట్ల మండలం చెరువు జమ్ములపాలెం జడ్పీ హైస్కూల్ ఆవరణలోహాకీ, 7న కబడ్డీ, వాలీబాల్, బాక్సింగ్, బాస్కెట్ బాల్, అర్చరీ, షెటిల్ బాడ్మింటన్ బాపట్ల కెవికె ఇండోర్ స్టేడియం, బాపట్ల మున్సిపల్ హైస్కూలులో నిర్వహిస్తారు. 8న వెయిట్ లిఫ్టింగ్ చీరాల వ్యాయామ కశాల్లో, 8న పురుషుల కోకో జె. పంగులూరు బిఎస్ఆర్ అండ్ బిఎన్ఎం జూనియర్ కళాశాల్లో, మహిళలకు కోకో ఖాజీపాలెం జిల్లా పరిషత్ హై స్కూలులో నిర్వహిస్తారు. మరిన్ని వివరాలకు పి శైలజను 7207476163 ఫోన్ ద్వారా సంప్రదించాలని తెలిపారు.

అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలి

మాట్లాడుతున్న సిఐటియు జిల్లా అధ్యక్షులు మణిలాల్

అమృతలూరులో నిరసన వ్యక్తం చేస్తున్న అంగన్వాడీలు

ప్రజాశక్తి - రేపల్లె

యాప్‌ల బారం, ఆన్లైన్ వర్క్, ఎఫ్‌అర్‌ఎస్ చేయలేక అనారోగ్యం బారిన పడుతున్న అంగన్వాడీల దీర్ఘకాలిక సమస్యలు పరిష్కరించాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు సిహెచ్ మణిలాల్, ఎపి అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) జిల్లా అధ్యక్షురాలు జై ఝాన్సీ డిమాండ్ చేశారు. ప్రాజెక్ట్ ఆఫీస్ వద్ద ఫోన్లతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్‌వాడీలకు అనేక రకాల యాప్స్ తీసుకొచ్చి పని భారం పెంచారని అన్నారు. ప్రస్తుతం ఆగస్టు 1 నుండి లబ్ధిదారులకు ఎఫ్‌ఆర్‌ఎస్ చేయాలని కొత్త నిబంధనతో ఫోన్స్ పనిచేయక తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత యాప్‌లు అన్నీ కలిపి ఒక యాప్‌గా తీసుకొస్తామని హామీ ఇచ్చిందని, కొత్త ఫోన్లు ఇస్తామని ప్రతినెలా చెబుతూ వచ్చారని అన్నారు. గత్యంతర లేని పరిస్థితుల్లో పాతఫోన్లను తిరిగి ప్రాజెక్ట్ ఆఫీసుల్లో అందజేస్తున్నామని తెలిపారు. ప్రభుత్వం వెంటనే 5జీతో కూడిన నూతన ఫోన్లు ఇవ్వాలని కోరారు. లేకుంటే ఆందోళన చేయాల్సి వస్తుందని హెచ్చరించారు. యూనియన్ లీడర్స్ కె రత్నకుమారి, ఎన్ కృష్ణకుమారి, డి జ్యోతి, టి నిర్మలజ్యోతి, శివలక్ష్మి పాల్గొన్నారు.

నిజాంపట్నం : మండలంలోని పల్లపట్ల సిడిపిఓ కార్యాలయం వద్ద సిఐటియు ఆధ్వర్యంలో అంగన్‌వాడి కార్యకర్తలు సోమవారం నిరసన తెలిపారు. యాప్స్ బారం, ఆన్లైన్ వర్క్, ఎఫ్‌అర్‌ఎస్ భారం తగ్గించాలని కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. సిఐటియు జిల్లా అధ్యక్షులు సిహెచ్ మణిలాల్ మాట్లాడారు. కార్యక్రమంలో పల్లపట్ల ప్రాజెక్ట్ యూనియన్ అధ్యక్షురాలు వై మేరీమణి, శిరీష, బేబిరాణి, మల్లేశ్వరి, మంగాదేవి, సంతోషకుమారి పాల్గొన్నారు.

అమృతలూరు : స్థానిక ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయం వద్ద అంగన్వాడీ కార్యకర్తలు సిఐటియు ఆధ్వర్యంలో సోమవారం సెల్ఫోన్లను అప్పగించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు బి అగస్టిన్ మాట్లాడారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు ఎం రత్నకుమారి, పి సుజాత, సావిత్రి, పద్మావతి, పి మనోజ్ పాల్గొన్నారు.

వేటపాలెం : స్థానిక సిడిపిఓ కార్యాలయం వద్ద సిఐటియు ఆధ్వర్యంలో అంగన్వాడి కార్యకర్తలు సోమవారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు ఎం వసంతరావు మాట్లాడారు. ఆధునిక ఫోన్లు కార్యకర్తలకు ఇవ్వాలని సూచించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ యూనియన్ జిల్లా కార్యదర్శి ఎలిజిబెత్ రేఖ, ప్రాజెక్టు నాయకులు బ్యూలా, డి బుల్లమ్మాయి, ప్రమీల పాల్గొన్నారు.

నిజాంపట్నంలో నిరసన తెలుపుతున్న దృశ్యం

వేటపాలెం సిడిపిఓకు వినతి పత్రం అందిస్తున్న అంగన్వాడీలు

సిఎం సహాయనిధి అందజేత

ప్రజాశక్తి - వేమూరు

చుండూరుకు చెందిన కట్టుపల్లి ప్రభాకరరావు, అమృతలూరు మండలం కూచిపూడికి చెందిన మన్యం సీతారామయ్య అనారోగ్యంతో ప్రైవేటు ఆసుపత్రిలో వైద్యం చేయించుకునేందుకు అవసరమైన ఖర్చుల నిమిత్తం ఎంఎల్‌ఎ ఆనందబాబు సిఫార్సుతో సిఎంఆర్‌ఎఫ్ నుండి మంజూరైన చెక్కులను సోమవారం అందజేశారు. కట్టుపల్లి ప్రభాకరరావుకు రూ.2.50లక్షలు, మన్యం సీతారామయ్యకు రూ.1.50వేల చొప్పున చెక్కులు అందజేశారు.

బంగారు కుటుంబాలను ఆదుకోవాలి

ప్రజాశక్తి - యద్దనపూడి

స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో పంచాయితీ కార్యదర్శులతో ఎంపిడిఓ పి మహమ్మద్ అఖీబ్ జావేద్ పి4పై సోమవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో ఇఒఆర్డి పిటివి కృష్ణ, పంచాయతీ రాణి, శరత్, మోహన్ బాబు, అశోక్, నాగేష్ పాల్గొన్నారు.

పేకాట జూదరులు అరెస్టు

ప్రజాశక్తి - చీరాల

పట్టణ శివారులో పేకాట ఆడుతున్న జూదరుల శిభిరంపై పోలీసులు ఆకస్మికంగా దాడులు చేశారు.ఒన్‌టౌన్ సీఐ సుబ్బారావు, కారంచేడు ఎస్‌ఐ భాషా ప్రత్యేక పోలీసు బృందాలతో 12 మంది పేకాట రాయుళ్లను సోమవారం అదుపులోకి తీసుకున్నారు. వారి నుండి రూ.2.9 లక్షల నగదు, 15 బైకులు, 12 మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్టు పోలీసులు తెలిపారు.

గడియార స్థంభం స్థలం పరిశీలిస్తున్న మహేందర్ నాథ్

గడియార స్తంభం నిర్మిస్తాం

ప్రజాశక్తి - చీరాల

పట్టణానికి కేంద్ర బిందువైన గడియార స్తంభం సెంటర్లో గడియార స్థంభం అదే ప్రాంతంలో నిర్మించి ప్రజల ఆకాంక్ష నెరవేరుస్తామని టిడిపి అధికార ప్రతినిధి ఎం మహేందర్ నాథ్ అన్నారు. ఆయనతోపాటు ఛైర్మన్ మించాల సాంబశివరావు, సర్విశెట్టి సుబ్బరామయ్య, అక్కిశెట్టి పుల్లయ్య, వడ్లమూడి ఆదినారాయణ, జిలాని, భూషణం, కాకి జాన్, హెూటల్ నరసయ్య పాల్గొన్నారు.

వర్కింగ్ జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి - బాపట్ల జిల్లా

వర్కింగ్ జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోరుతూ రాష్ట్రంలోని అన్ని జిల్లా కేంద్రాల్లో డిమాండ్స్ డే సోమవారం నిర్వహించాలని ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ పిలుపునిచ్చిన నేపథ్యంలో పట్టణంలో జర్నలిస్టులు సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని కలెక్టర్ జె వెంకట మురళికి అందజేశారు. సుదీర్ఘ కాలంగా పెండింగ్‌లో వున్న జర్నలిస్టుల ఇంటి స్థలాల కేటాయింపు జరపాలని, పెన్షన్ చెల్లింపు, అక్రిడిటేషన్ల జారీకి వీలుగా కొత్త జిఒ తేవాలని, మీడియాలోని ప్రస్తుత పరిస్థితిని అధ్యయనం చేసేందుకు వీలుగా మీడియా కమిషన్ ఏర్పాటు చేయాలని కోరారు. జర్నలిస్టులకు అవార్డులను ప్రధానం చేయడం, రాష్ట్ర కేంద్రంలో వృద్ధ జర్నలిస్టుల కోసం ఓల్డ్ ఏజ్ హెూం నిర్మాణం చేపట్టాలని వర్కింగ్ జర్నలిస్టులు కోరుతున్న అంశాలను రాష్ట్ర ప్రభుత్వం దష్టికి తీసుకువెళ్ళాలని కలెక్టర్‌ను కోరారు. కార్యక్రమంలో బాపట్ల జర్నలిస్టు ప్రతినిధులు ఎన్ జయప్రకాష్, కె కమలాకర్, షేక్ సుభాని, బి గోపి, బి దీపక్, షాజహాన్, అక్కి శీను, పెరికల బాబు పాల్గొన్నారు.

కలెక్టర్‌కు వినతి పత్రం అందజేస్తున్న జర్నలిస్టులు

నిర్లక్ష్యం వహిస్తే ఉపేక్షించేది లేదు : ఎస్‌పి

ప్రజాశక్తి - బాపట్ల జిల్లా

అర్జీదారుల సమస్యలు నిర్ణిత గడువులోపు చట్టపరిధిలో పరిష్కరించాలని ఎస్పీ తుషార్ డూడి పోలీస్ అధికారులను ఆదేశించారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రజాసమస్యల పరిష్కార వేదికకు జిల్లా నలుమూలల నుండి వచ్చిన ప్రజలు తమ సమస్యలను స్వయంగా ఎస్పీకి విన్నవించుకున్నారు. ప్రజల సమస్యలు విని, వారు ఇచ్చిన అర్జీలను పరిశీలించి సంబంధిత పోలీస్ అధికారులకు ఫోన్ చేసి మాట్లాడారు. పిజిఆర్‌ఎస్ ద్వారా వచ్చిన అర్జీలను చట్ట పరిదిలో త్వరితగతిన విచారించి నిర్ణిత గడువులోపు సమస్య పరిష్కారం చూపని యెడల సంబంధిత పోలీసు అదికారులపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కుటుంబ కలహాలు, ఆర్థిక లావాదేవీలు, భూ వివాదాలు, ఇతర సమస్యల గురించి 67 మంది అర్జీదారులు తమ సమస్యలు విన్నవించుకున్నారు. కార్యక్రమంలో సీసీఎస్ డిఎస్పి జగదీష్ నాయక్, పిజిఆర్‌ఎస్ సెల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ఎరువుల కొరత నివారించాలి

ప్రజాశక్తి - బాపట్ల

వ్యవసాయ ఆరంభమైన ప్రస్తుత పరిస్థితుల్లో రైతులకు ఎరువుల కొరత పరిష్కరించాలని వైసిపి జిల్లా అధ్యక్షులు మెరుగు నాగార్జున కోరారు. కలెక్టరేట్‌లోని ప్రజా సమస్యల పరిష్కార వేదికలో యూరియా సమస్య తక్షణమే పరిష్కరించాలని కోరుతూ శాసన సభ మాజీ ఉపసభాపతి కోన రఘుపతి, వైసిపి పర్చూరు ఇన్చార్జి గాదె మధుసూదనరెడ్డి, వైసిపి రాష్ట్ర కార్యదర్శులు మోదుగుల బసవపున్నారెడ్డి, చేజర్ల నారాయణరెడ్డితో కలిసి కలెక్టరుకు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు జోగి రాజా, నాయుడు జలారామిరెడ్డి, బుల్లిరెడ్డి, వైసిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘర్షణలకు పాల్పడితే చర్యలు

ప్రజాశక్తి వార్తకు స్పందన

ప్రజాశక్తి - చీరాల

స్థానిక ఎన్ఆర్ అండ్ పిఎం బాలుర ఉన్నత పాఠశాల మైందానంలో 'యువకుల మధ్య తీవ్ర ఘర్షణ' అనే శీర్షిక తో ప్రజాశక్తి పత్రికలో సోమవారం ప్రచురితమైన వార్త కథనానికి ఒకటవ పట్టణ పోలీసులు స్పందించారు. సంఘటనలు పునరావృతం జరగకుండా యువకులకు ఎస్ఐ రాజ్యలక్ష్మి తన సిబ్బందితో కలిసి కౌన్సిలింగ్ ఇచ్చారు. శాంతి, భద్రతలు కల్పించేందుకు పోలీసులు కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. మద్యం, మత్తు పదార్థాలకు అలవాటు పడితే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. మత్తు పదార్థాలు వినియోగిస్తున్నట్లు సమాచారం తెలిస్తే చెప్పాలన్నారు

బ్యానర్ ఆవిష్కరిస్తున్న కలెక్టర్ జెవి మురళి

కంటి చూపు సంరక్షణపై జాగ్రత్తలు

ప్రజాశక్తి - బాపట్ల

కంటి ఆరోగ్య సంరక్షణపై తీసుకోవలసిన జాగ్రత్తలను ప్రజలకు వివరించాలని కలెక్టర్ జె వెంకట మురళి వైద్యారోగ్య శాఖ అధికారులను ఆదేశించారు. కండ్లకలక నివారణ చర్యల్లో భాగంగా జాతీయ అంధత్వ నివారణ సంఘం ప్రచార బ్యానర్ ఆయన ఆవిష్కరించారు. కార్యక్రమంలో డిఎం అండ్ హెచ్ఓ ఎస్ విజయమ్మ, డిఆర్ఓ గంగాధర్ గౌడ్, ఆర్డీఒ పి గ్లోరియా పాల్గొన్నారు.

డిడిఓ కార్యాలయం పరిశీలిస్తున్న డిప్యూటీ సీఎం ఓఎస్డి

పిఆర్ వ్యవస్థ సేవలు విస్తృతం

ప్రజాశక్తి - బాపట్ల

పంచాయతీ రాజ్ వ్యవస్థను గ్రామీణ ప్రజలకు చేరువ చేసేందుకు డిప్యూటి సిఎం పవన్‌కళ్యాణ్ కృషి చేస్తున్నారని డిప్యూటీ సీఎం ఓఎస్డి కె వెంకటకృష్ణ అన్నారు. స్థానిక డివిజనల్ డెవలప్ అధికారి కార్యాలయాన్ని ఆయన సోమవారం సందర్శించారు. ఆర్డీఒ తరహాలో పిఆర్ శాఖలో డిడిఓ పరిపాలన, అభివృద్ధి, సంక్షేమం, పర్యవేక్షణ, ఎన్నికల నిర్వహణ వంటి కీలక విధులు నిర్వహించాల్సి ఉంటుందని అన్నారు. ఆయన వెంట ఈటిసి ప్రిన్సిపాల్ డి వెంకటరావు, జెడ్‌పి డిప్యూటీ సిఇఒ చొప్పర కృష్ణ, ఇఇ పిఆర్ వేణుగోపాలరెడ్డి, బాపట్ల, రేపల్లె, చీరాల డిడిఓలు విజయలక్ష్మి, పద్మ, పద్మావతి, ఎంపిడిఓ బాబురావు, డిఇ పిఆర్ పి రాజన్న, ఎఇ పిఆర్ మోహనరావు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న వైసీపీ అధికార ప్రతినిధి కె వెంకటరెడ్డి

అశోక్‌బాబు దీక్ష విరమణ

ప్రజాశక్తి - రేపల్లె

రైతు సమస్యలు పరిష్కరించాలని పోరాటం చేస్తున్న వైసిపి వేమూరు ఇన్‌చార్జి వరికూటి అశోక్ బాబు నిరాహార దీక్ష సోమవారం విరమించారు. డిఎస్పి ఆవుల శ్రీనివాస రావు ఆధ్వర్యంలో ఇరిగేషన్ అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కరించే దిశగా కృషి చేశారు. గంగోలు డ్రైన్‌లో తూటి కాడ తొలగింపుకు అధికారులు ఒప్పుకోవడంతో సమస్య పరిష్కారమైంది. మాజీ మంత్రి మెరుగు నాగార్జున, శైలజనాథ్, ఎస్సీ కమిషన్ ఛైర్మన్ విక్టర్ పాల్ పాల్గొన్నారు.

అక్రమ కేసులు పెట్టే పోలీసులను వదలం

రాష్ట్రంలో రెడ్ బుక్ రాజ్యాంగం పేరుతో వైసిపి నాయకులు, కార్యకర్తలపై అక్రమ కేసులు పెడుతున్న పోలీసులను వదిలి పెట్టమని వైసిపి రాష్ట్ర అధికార ప్రతినిధి కారుమూరు వెంకటరెడ్డి హెచ్చరించారు. గత నాలుగు రోజులుగా పట్టణంలోని ప్రభుత్వ వైద్యశాల్లో నిరాహార దీక్ష చేస్తున్న వరికూటి అశోక్ బాబును ఆయన సోమవారం పరామర్శించారు. అనంతరం విలేకర్లతో మాట్లాడారు. వైసిపి అధ్యక్షుడు కరేటి శేషగిరి, చిత్రాల ఓబేదు పాల్గొన్నారు.

యద్దనపూడి : యద్దనపూడి, మార్టూరు మండలాలకు చెందిన బహుజన నాయకులు, వైసిపి ఇన్‌ఛార్జి మధుసూదనరెడ్డి రేపల్లెలో దీక్ష చేస్తున్న వైసీపీ వేమూరు ఇన్చార్జి వరికూటి అశోక్ బాబును సోమవారం పరామర్శించారు. ప్రకాశం జిల్లా బహుజన నాయకుడు మైలా నాగేశ్వరరావు, ప్రభాకర్, అనిల్, చిన్నానాయక్, గంగయ్య పాల్గొన్నారు.



ప్రత్యామ్నాయ పంటలు సాగుచేయాలి

ప్రజాశక్తి-మద్దిపాడు

రైతులు పొగాకు పంటకు బదులుగా ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయాలని జిల్లా వ్యవసాయ అధికారి శ్రీనివాసరావు తెలిపారు. మండల పరిధిలోని నాగన్నపాలెం గ్రామంలో ఆత్మ వారి సౌజన్యంతో ప్రత్యామ్నాయ పంటల సాగుపై రైతులకు సోమవారం శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మారుతున్న కాలానికి అనుగుణంగా రైతులు వ్యవసాయంలో సరికొత్త పద్ధతులను అనుసరించాలన్నారు. పొగాకుకు ప్రత్యామ్నాయంగా శనగ, మినుము, మొక్కజొన్న పంటలను సాగు చేయాలన్నారు. ఆత్మ డిప్యూటీ ప్రాజెక్టు డైరెక్టర్ విజయనిర్మల మాట్లాడుతూ ఆత్మ పథకాలు, ప్రదర్శన క్షేత్రాలు, శిక్షణ కార్యక్రమాలు, విజ్ఞాన యాత్రలు వ్యవసాయ శాఖ ద్వారా చేపడుతున్న కార్యక్రమాలను వివరించారు. అనంతరం రైతులకు మినుములు, నవ ధాన్యాల క్విట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎపిసిఎన్ ఎఫ్ సుభాషిని, ఏడిఏ ఎఫ్ఏఏం, సర్పంచి కాకర్ల విజయకుమార్, ఆత్మ బిటిఎం శేషారావు, ఎటిఎం రామిరెడ్డి, రైతు సంఘం నాయకుడు ఉమా మహేశ్వరరావు, వ్యవసాయ శాఖ సిబ్బంది రాజు, ప్రసన్న, లక్ష్మి, సాగర్, మనోహర్, రైతులు పాల్గొన్నారు.